Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్‌సి ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 257 | హైదరాబాద్ | శనివారం 01 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## వారిని మనస్ఫూర్తిగా

# క్షమిస్తున్నా!

### వీడియో ద్వారా ప్రధాని మోదీ సందేశం

న్యూఢిల్లీ, జూలై 31: ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఇటీవల జరిగిన 'చలో పార్లమెంట్' నిరసనలో కొందరు తనతోపాటు తన దివంగత తల్లిని దూషించారని, అయినప్పటికీ మనస్ఫూర్తిగా క్షమిస్తున్నానంటూ ప్రధాని మోదీ భావోద్వేగానికి గురయ్యారు. శుక్రవారం ఈ మేరకు ఆయన ఇన్‌స్టాగ్రాం ద్వారా వీడియో సందేశమిచ్చారు. తమ ప్రభుత్వానికి ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు తీసుకునే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. తప్పులు చేయడం సహజమని, కానీ, ఆ తప్పుల నుండి పాఠాలు నేర్చుకోవడం ముఖ్యమని చెప్పుకొచ్చారు. దూషించిన వారిపై కోర్టు కేసులు పెట్టడం లేదా శిక్షించడం లేదా సామాజికంగా దూరంగా పెట్టడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని అభిప్రాయపడ్డారు. తాను తీసుకున్న ఈ క్షమాపణ నిర్ణయాన్ని యావత్ దేశప్రజలంతా ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. తప్పుదారి పట్టిన యువతను సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత పెద్దలపైనే ఉందని పేర్కొన్నారు. ఇకనైనా విద్యార్థులు గతాన్ని మరచిపోయి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



## మంత్రివర్గ విస్తరణకు

# జెన్‌జీ బ్రేక్!

### తెరపైకి కొత్త నినాదం.. సీనియర్ నేతల మధ్య పోటీ

### వివాదం వద్దనుకుంటున్న అధిష్ఠానం.. కీలక బేటీలో గ్రీన్‌సిగ్నల్ ఇవ్వని పెద్దలు

### కోల్డ్ స్టోరేజీకి చేరిన ప్రతిపాదన.. ఆశావహుల్లో నిరాశ

**అదిగో.. ఇదిగో అంటూ ఊరించిన మంత్రివర్గ విస్తరణ అంశం అటకెక్కింది. తెలంగాణలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావొస్తున్నా.. ఇంకా పూర్తి స్థాయి మంత్రివర్గం ఏర్పాటు కాకపోవడం, ఖాళీగా ఉన్న బెర్తుల కోసం ఆశావహులు క్యూ కడుతున్న నేపథ్యంలో అధిష్ఠానం వారి ఆశలపై నీళ్లు చల్లింది.**

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

తాజాగా జరిగిన ఢిల్లీ పర్యటనతో ఏదో ఒక శుభవార్త వింటామని భావించిన ఆశావహులకు అధిష్ఠానం రివర్స్ షాక్ ఇచ్చిందనే చెప్పాలి. ఇప్పటికే పదుల సంఖ్యలో ఉన్న ఆశావహులకు తోడు.. కొత్తగా తెరపైకి జెన్‌జీలకు మంత్రిపదవులు ఇవ్వాలనే అంశం తెరపైకి వచ్చింది. అలాగే, ఆశావహుల్లో ఏ ఒక్కరికి పదవి ఇచ్చినా.. అసంతృప్తి జ్వాలలు రేగుతాయని అంచనాకు వచ్చిన అధిష్ఠానం వచ్చినట్లు సమాచారం. ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యనేతలు సాగించిన మూడు రోజుల సుదీర్ఘ చర్చలు, ఏఐసీసీ సమన్వయ కమిటీ భేటీల తర్వాత మంత్రివర్గ విస్తరణ అంశాన్ని ప్రస్తుతానికి కోల్డ్ స్టోరేజీలో పెట్టినట్లు సమాచారం. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహా సీనియర్లంతా ఢిల్లీ వేదికగా

- మిగతా 2వ పేజీలో




## పీఎం-కిసాన్..

# మరో ఐదేళ్లు

- రైతన్నలకు ఆర్థిక సాయం పథకం 2031 వరకు పొడిగింపు
- పథకం అమలుకు రూ.3.15 లక్షల కోట్లు కేటాయింపు
- 'సముద్ర మంథన్'కు రూ.84,084 కోట్లు
- రూ. 5,070 కోట్లతో 'పీఎం సూర్య సరోవర్'
- కేంద్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలు

న్యూఢిల్లీ: దేశంలో రైతన్నలకు ఆర్థిక మద్దతును పొడిగిస్తూ కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. అన్నదాతలకు ప్రతిఏటా మూడు విడతల్లో పెట్టుబడి సాయం అందించే ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి(పీఎం-కిసాన్) పథకాన్ని 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31

- మిగతా 2వ పేజీలో



## జనన మరణాల

# బిల్లుకు ఆమోదం

- గందరగోళం మధ్య లోక్‌సభలోకి సవరణ బిల్లు
- విద్యార్థులపై లాఠీచార్జిపై చర్చకు విపక్షాల డిమాండ్
- చర్చ లేకుండానే బిల్లు ఆమోదం
- పెద్దలసభలోనూ విపక్షాల నిరసన హోరు
- ఉభయ సభలు 3వ తేదీకి వాయిదా

న్యూఢిల్లీ, జూలై 31: ఉభయ సభల్లో శుక్రవారం పదోరోజు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా జరిగాయి. శుక్రవారం ఉదయం లోక్‌సభ ప్రారంభమైన తర్వాత కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ 'జనన మరణాల నమోదు సవరణ 2026 బిల్లు ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో విపక్ష సభ్యులు ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జి, నీట్ పేపర్ లీకేజీ, అయోధ్య రామ్‌మందిరం నిధుల

- మిగతా 2వ పేజీలో

# మీ పెట్టుబడులకు రక్షణ

## వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం

### ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఫ్యూచర్ సిటీకి రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### సీఐఐ ఉత్తరాది ప్రతినిధులతో భేటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: పెట్టుబడులకు సురక్షిత స్థానమైన తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఉత్తరాది ప్రతినిధులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. పెట్టుబడులకు రక్షణగా నిలుస్తామని హామీ ఇచ్చారు. సీఎంతో సీఐఐ ఉత్తర భారత ప్రతినిధులు శుక్రవారం భేటీ అయ్యారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పాలనలో అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్‌రోడ్డు, ఫార్మా, ఐటీ కంపెనీలు హైదరాబాద్‌కు తరలివచ్చాయని సీఎం తెలిపారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ పాలనలో కొన్ని పాలసీలు ప్రవేశపెట్టారని.. వాటిని కొనసాగిస్తూనే తాము సరికొత్త పాలసీలు తీసుకువచ్చామని చెప్పారు. రాష్ట్రంలో విధానపరమైన స్తబ్దత లేదని.. నాయకులు ఎవరైనా, పార్టీ ఏదైనా మంచి పాలసీ తీసుకొస్తే అది కొనసాగుతోందన్నారు.

**ఫ్యూర్‌కు తరలిస్తాం..**

ఫారూచ్యన్ 500 కంపెనీలు భారత్ ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టాలనేది తమ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కాలుష్యంతో ఢిల్లీ, వర్షాలతో ముంబై, ట్రాఫిక్ కష్టాలతో బెంగళూరు, ప్రకృతి వైపరీత్యాలతో చెన్నై సతమవుతున్న నేపథ్యంలో భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించామని సీఎం చెప్పారు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ప్రాంతాన్ని క్యూర్‌గా గుర్తించామని, ఇక్కడ సేవా రంగానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ఔటర్ నుంచి రీజనల్ రింగ్‌రోడ్డు వరకు ప్రాంతాన్ని ప్యూర్‌గా గుర్తించామని.. అక్కడ తయారీ రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రీజనల్ రింగ్‌రోడ్డు వెలుపల వ్యవసాయం, వ్యవసాయ

- మిగతా 2వ పేజీలో




## పార్లమెంట్ పవిత్రతను

# కాపాడండి

- లేదంటే కఠిన చర్యలు తీసుకుంటాం
- లోక్‌సభలో విపక్ష ఎంపీలపై స్పీకర్ ఆగ్రహం
- రాజ్యసభలోనూ విపక్షాలను తప్పుపట్టిన చైర్మన్
- ఉభయ సభలు సోమవారానికి వాయిదా



# పరుగులు తీస్తున్న కృష్ణమ్మ

### జూరాల 24 క్రస్టు గేట్ల ఎత్తివేత

### శ్రీశైలం ప్రాజెక్టులోకి 1.31 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

ధరూరు/అచ్చంపేట: ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులోకి భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. గురువారం రాత్రి 9 గంటల వరకు ప్రాజెక్టుకు 1.04 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. శుక్రవారం రాత్రి 8 గంటల వరకు 1.22 లక్షల క్యూసెక్కులకు పెరిగింది. కృష్ణానది

- మిగతా 2వ పేజీలో



## ఇన్-సర్వీస్ టీచర్లకు టెట్ తప్పనిసరి

# నిబంధన ఉపసంహరించాలి

### రాహుల్ గాంధీకి ఏఐపీటీఎఫ్ వినతి

ఢిల్లీ, జూలై 31 (ప్రజాతీర్పు)

ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ తప్పనిసరి చేసే నిబంధనను ఉపసంహరించాలని అఖిల భారత ప్రాథమిక ఉపాధ్యాయుల సమాఖ్య (ఏఐపీటీఎఫ్) కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఏఐపీటీఎఫ్ జాతీయ అధ్యక్షుడు బసవరాజ్ గురికర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి శుక్రవారం వినతిపత్రాన్ని సమర్పించిందని ఏఐపీటీఎఫ్ జాతీయ కార్యదర్శి వై యస్ శర్మ తెలిపారు. ఎన్‌సీటీఈ మార్గదర్శకాల ప్రకారం విధుల్లో ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ తప్పనిసరి చేయడం అన్యాయమని ప్రతినిధి బృందం పేర్కొంది. ఈ నిర్ణయం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల మనోధైర్యాన్ని దెబ్బతీయడంతో పాటు విద్యా వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొంది. విధుల్లో ఉన్న ఉపాధ్యాయుల హక్కులు, గౌరవాన్ని పరిరక్షించేలా కేంద్ర ప్రభుత్వం ఈ నిబంధనను ఉపసంహరించుకునేలా జోక్యం చేసుకోవాలని కోరింది. అనంతరం ఈ బృందం నూతనంగా

- మిగతా 2వ పేజీలో

# పరుగులు తీస్తున్న కృష్ణమ్మ

(మొదటి పేజీ తరువాయి)

వరద ప్రవాహాన్ని బట్టి ఉదయం నుంచి క్రమక్రమంగా క్రస్టు గేట్ల సంఖ్యను పెంచుతూ నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు 24 క్రస్టు గేట్లను ఎత్తి స్పిల్‌వే ద్వారా 95, 592 క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి ద్వారా మరో 35,502 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8.01 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు పీజేపీ అధికారులు తెలిపారు. ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు భారీ ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద వస్తోంది. శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో ప్రాజెక్టుకు జూరాల నుంచి స్పిల్‌వే, విద్యుదుత్పత్తి ద్వారా 1,31,094 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 834.40 అడుగులతో 54 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 215.807 టీఎంసీలు.

# జనన మరణాల బిల్లుకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

దుర్వినియోగంపై చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ, వెల్ వద్దకు వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో సభలో గందరగోళం ఏర్పడింది. చర్చలో భాగస్వాములు కాకుండా సభను అడ్డుకోవడంపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఆగ్రహం వ్యక్తం చేశారు. విపక్ష సభ్యుల తీరు విచారకరమని వాపోయారు. సభ్యులంతా స్పీకర్ ఓంబిర్లా సభ నిర్వహణకు సహకరించాలని సముదాయించే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. సభ తిరిగి ప్రారంభమైన తర్వాత ఎలాంటి చర్చ లేకుండానే జనన మరణాల నమోదు సవరణ బిల్లు సభ ఆమోదం పొందింది. బిల్లు ఆమోదం పొందిన తర్వాత కూడా నిరసనలు కొనసాగడంతో సభాపతి సభను 3వ తేదీకి వాయిదా వేశారు. అయితే, ఈ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందాల్సి ఉంది. తిరిగి 3వ తేదీ సభ ప్రారంభమైన తర్వాత బిల్లు ఆమోదం పొందే అవకాశం ఉంది. మరోవైపు, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌పై కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ లోక్‌సభలో సభా హక్కుల ఉల్లంఘన (ప్రివిలేజ్) నోటీసు ఇచ్చారు. గతనెల 20న ఢిల్లీలో సీజేపీ నేతలు, విద్యార్థులు చేపట్టిన 'చలో సంసద్' నిరసనలో ఎలాంటి కాల్పులు, లాఠీచార్జి జరగలేదని కేంద్ర మంత్రి సభావేదికగా పేర్కొన్నారని, తద్వారా సభను తప్పుదోవ పట్టించేందుకు యత్నించారని ఆయన తప్పుబట్టారు.

### రాజ్యసభలోనూ హైడ్రామా

రాజ్యసభలోనూ విపక్షాలు ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జిపై చర్చ జరగాలని పట్టుబట్టాయి. సభా కార్యక్రమాలన్నింటినీ పక్కన పెట్టి, వెంటనే లాఠీచార్జి అంశంపై చర్చ పెట్టాలని చైర్మన్ రాధాకృష్ణన్‌కు విపక్షనేత మల్లికార్జున ఖర్గే రూల్ 267 ప్రకారం నోటీసు ఇచ్చారు. 'దేశ చరిత్రలో ఇంతవరకూ ఎన్నడూ జరగని విధంగా విద్యార్థులపై లాఠీచార్జి, అణచివేత జరిగింది. విద్యార్థినులను పోలీసులు ఈడ్చుకెళ్లారు. అందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి. విద్యార్థులు ఆందోళనను ఉపసంహరించుకుంటే చట్టపరమైన చర్యలు ఉండవని ప్రభుత్వాలు హామీ ఇచ్చాయి. కానీ, ఇప్పుడు అందుకు విరుద్ధంగా విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లు నమోదవుతున్నాయి. విద్యార్థుల నిర్బంధమూ జరుగుతున్నది' అని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. అయితే.. ఖర్గే ఇచ్చిన నోటీసు చెల్లదని చైర్మన్ రాధాకృష్ణన్ కొట్టిపడేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. సభ పలుమార్లు వాయిదా పడింది. చివరకు చైర్మన్ సభను 3వ తేదీకి వాయిదా వేశారు.



# ఇన్-సర్వీస్ టీచర్లకు టెట్ తప్పనిసరి నిబంధన ఉపసంహరించాలి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ప్రహ్లాద్ జోషిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా 2010 ఆగస్టు 23కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు గతంలో ఎన్‌సీటీఈ జారీ చేసిన నోటిఫికేషన్ల ద్వారా టెట్ నుంచి మినహాయింపు కల్పించారని, ఆ చట్టపరమైన నిబంధనల ఆధారంగానే వేలాది మంది ఉపాధ్యాయులు 15 సంవత్సరాలకు పైగా సేవలు కొనసాగించారని తెలిపింది. అయితే ఇప్పుడు అదే ఉపాధ్యాయులకు ఉద్యోగం కొనసాగించాలంటే తప్పనిసరిగా టెట్ ఉత్తీర్ణత సాధించాలనే పరిస్థితి ఏర్పడటంతో దేశవ్యాప్తంగా ఆందోళన, అనిశ్చితి నెలకొందని వివరించింది. విద్యా హక్కు చట్టం -2009 అమలుకు ముందు నియమితులైన ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు తప్పనిసరి టెట్ నిబంధన నుంచి మినహాయింపు కల్పించేలా చట్ట సవరణ చేపట్టాలని కోరింది. ఈ కార్యక్రమంలో లోక్‌సభ సభ్యుడు జి. కుమార్ నాయక్, ఏఐపీటీఎఫ్ సీనియర్ ఉపాధ్యక్షుడు హరిగోవిందన్, ఏఐపీటీఎఫ్ జాతీయ వర్కింగ్ కార్యదర్శి వినోద్ తక్రన్,వర్కింగ్ ప్రెసిడెంట్ సీమా మాథుర్, ఎఐపిటిఎఫ్ జాతీయ కార్యదర్శి వై యస్ శర్మ, జాతీయ నాయకులు నవీన్ సంగ్వాన్, తరుణ్ సుహాగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఖరీఫ్ కు పీఎంఎఫ్‌బీవై బీమా భాగస్వామిగా టాటా ఏఐజీ

**విజయవాడ:** 2026 ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లోని తొమ్మిది జిల్లాల్లో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను (పీఎంఎఫ్‌బీవై) బీమా భాగస్వామిగా టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ అమలు చేయనుంది. అనకాపల్లి, బాపట్ల, చిత్తూరు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కృష్ణ, కర్నూలు, ఎన్‌టీఆర్, పార్వతీపురం మన్యం, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలు వీటిలో ఉన్నాయి. స్కీము కింద నోటిఫై చేసిన పంటలను సాగు చేస్తున్న రైతులను పథకంలో ఎన్‌రోల్ చేసేందుకు టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ తోడ్పాటు అందిస్తుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, పంట సంబంధ రిస్కుల నుంచి ఎదురయ్యే ఆర్థిక ప్రభావాలను అధిగమించేందుకు, జీవనోపాధిని సంరక్షించుకునేందుకు పీఎంఎఫ్‌బీవైలో చేరడం వల్ల రైతులకు ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటుంది. బ్యాంకులు, కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్‌సీ) లేదా నేరుగా అధికారిక పీఎంఎఫ్‌బీవై వెబ్‌సైట్ ద్వారా రైతులు ఎన్‌రోల్ చేసుకోవచ్చు. అలాగే కటాఫ్ తేదీలోగా తమకు వర్తించే ప్రీమియంను చెక్ చేసుకుని, ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేయొచ్చు. ప్రకృతి వైపరీత్యాలు, కీటకాలు, వ్యాధుల వల్ల తలెత్తే పంట నష్టాల నుంచి రైతులకు ఆర్థిక భద్రతను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా పీఎంఎఫ్‌బీవై పంట బీమా పథకాన్ని అందిస్తున్నాయి.

# పీఎం-కిసాన్.. మరో ఐదేళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక సంవత్సరం వరకు పొడిగించాలని నిర్ణయించింది. రాబోయే ఐదేళ్లలో ఈ పథకం అమలుకు రూ.3.15 లక్షల కోట్లు కేటాయించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ శుక్రవారం సమావేశమైంది. 2026--2031 కాలానికి సంబంధించి వ్యవసాయంతోపాటు పునరుత్పాదక ఇంధనం, చమురు అన్వేషణకు భారీగా నిధులు కేటాయిస్తూ నిర్ణయాలు తీసుకున్నారు. పలు కీలక ప్రాజెక్టులకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ నిర్ణయాల వివరాలు, పథకాల గణాంకాలను ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది.

### పీఎం-కిసాన్‌తో సత్ఫలితాలు

పీఎం--కిసాన్ పథకంలో ఆశించిన ఫలితాలు వస్తున్నట్లు గుర్తించారు. నీతి ఆయోగ్ ఆధ్వర్యంలోని డెవలప్‌మెంట్ మానిటరింగ్, ఎవాల్యుయేషన్ ఆఫీస (డీఎంఈఓ) నివేదిక ప్రకారం.. 92 శాతం మంది లబి?ధదారులు ఈ నగదును నేరుగా వ్యవసాయ పనులకు వినియోగించారు. 85 శాతం రైతులు తమ వ్యవసాయ ఆదాయం పెరిగిందని, ప్రైవేట్ అప్పులపై ఆధారపడటం తగ్గిందని చెప్పారు. పీఎం--కిసాన్ పథకం అమలుతో 2020--21 నుంచి 2025--26 మధ్య కాలంలో దేశవ్యాప్తంగా సాగు విస్తీర్ణం 9.65 శాతం, ఉత్పాదకత 10.53 శాతం మేర పెరిగినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఫలితంగా మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో 21.18 శాతం వృద్ధి నమోదైంది.

### చమురు అన్వేషణకు 'సముద్ర మంథన్'

దేశీయంగా చమురు, సహజ వాయువుల అన్వేషణ, ఉత్పత్తిని పెంచే ఉద్దేశంతో జాతీయ ఆఫ్‌షోర్ అన్వేషణ పథకం 'సముద్ర మంథన్'కు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఈ ప్రాజెక్టుకు రూ.84,084 కోట్లు కేటాయించారు. సముద్రగర్భ అన్వేషణల ద్వారా 600 మిలియన్ మెట్రిక్ టన్నుల చమురు నిల్వలను వెలికితీయవచ్చని అంచనా వేస్తున్నారు. మౌలిక సదుపాయాల కల్పన, ఆఫ్‌షోర్ టెక్నాలజీ పెంపు, మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దేశీయ తయారీ రంగాన్ని బలోపేతం చేసేందుకు ఈ ప్రాజెక్టు ఉపకరిస్తుంది. దీర్ఘకాలిక ఇంధన భద్రత సాధన దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

### సౌర విద్యుత్‌కు 'పీఎం సూర్య సరోవర్'

జలాశయాలపై తేలియాడే సౌర విద్యుత్ (ఫ్లోటింగ్ సోలార్ ఫొటోవోల్టాయిక్) ప్రాజెక్టుల అభివృద్ధి కోసం 'ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజన(పీఎం--ఎస్-ఎస్‌వై)'ను కేంద్రం తీసుకొచ్చింది. ఈ కార్యక్రమానికి రూ.5,070 కోట్లు కేటాయించారు. ఈ పథకం కింద 5,000 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నారు. 2026-27 నుంచి 2030--31 మధ్య ఈ ప్రాజెక్టులను మంజూరు చేస్తారు. 2032--33 వరకు ఆర్థిక సాయం కొనసాగిస్తారు. పూర్తయిన ప్రాజెక్టులకు మెగావాట్‌కు రూ.కోటి చొప్పున కేంద్ర ఆర్థిక సాయం(సీఎఫ్ఏ) కింద అందజేస్తారు. ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాల అధ్యయనానికి గరిష్టంగా రూ.50 లక్షల వరకు అందజేస్తారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోలార్ ఎనర్జీ (ఎన్ఐఎస్ఈ) అంచనాల ప్రకారం దేశవ్యాప్తంగా జలాశయాలపై 102.18 గిగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉంది. ప్రస్తుతం 700 మెగావాట్ల సామర్థ్యం మాత్రమే అందుబాటులో ఉంది. కొత్త ప్రాజెక్టుల వల్ల భూమి కొరత సమస్యను అధిగమించవచ్చు. ఏటా సుమారు 10 మిలియన్ టన్నుల కార్బన్ ఉద్గారాలు తగ్గడంతోపాటు 16 వేల నుంచి 17 వేల వరకు పూర్తిస్థాయి ఉద్యోగావకాశాలు లభిస్తాయని అంచనా.

# మంత్రివర్గ విస్తరణకు జెన్‌జీ బ్రేక్!

(మొదటి పేజీ తరువాయి)

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలతో పలు విడతలుగా సమావేశమైనప్పటికీ, కేబినెట్ విస్తరణ లేదా మార్పుచేర్పులకు అధిష్ఠానం అంగీకరించలేదని సమాచారం. దీంతో చాన్నాళ్లుగా మంత్రి పదవులపై ఆశలు పెంచుకున్న ఆశావహులకు నిరాశే మిగిలింది.

### తెరపైకి జెన్‌జీ కోటా.

ఢిల్లీలో జెన్‌జీ చేసిన ఉద్యమ ఎఫెక్ట్ తెలంగాణ మంత్రివర్గ విస్తరణపైనా పడింది. జెన్‌జీకి జాతీయ, రాష్ట్ర కాంగ్రెస్ మద్దతుగా నిలిచిన విషయం తెలిసిందే. అక్కడ రాహుల్‌గాంధీ, ఇక్కడ సీఎం రేవంత్ జెన్‌జీలతో సమాంతరంగా ఉద్యమం చేశారు. ఒకడుగు ముందుకేసిన సీఎం రేవంత్‌రెడ్డి చట్టసభలకు పోటీ చేసే వయస్సును 21 ఏళ్లకు తగ్గించి, జెన్‌జీకి ప్రాధాన్యం ఇవ్వాలని.. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేసి పంపుతామని ప్రకటించారు. ఈ జెన్-జీ నినాదంతో యువ ఎమ్మెల్యేలకు సైతం ప్రాతినిధ్యం కల్పించాలనే చర్చ సరికొత్త సమీకరణాలను తెచ్చిపెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి సైతం యువ ముఖాలకు అవకాశం ఇవ్వాలనే ఆలోచనను తెరపైకి తెచ్చినట్లు వార్తలు రావడం, స్థానిక సంస్థల సమయానికి ఓటు బ్యాంకును ఆకట్టుకోవాలనే వ్యూహాలు రేసును మరింత సంక్లిష్టంగా మార్చాయి. సీనియర్ వర్సెస్ జూనియర్, రెడ్డి వర్సెస్ బీసీ, ఎస్సీ సామాజిక సమీకరణాల మధ్య సమతుల్యత సాధించడం దాదాపు అసాధ్యంగా మారడంతోనే విస్తరణ నిర్ణయాన్ని వాయిదా వేశారు.

### ఆశావహుల్లో నిరాశ

కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవుల పోటీ ఊహించని మలుపులు తిరుగుతోంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి వంటి సీనియర్లు ఒకవైపు గట్టిగా ఒత్తిడి తెస్తుండగా.. మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న బెర్తుల భర్తీ లేదా రీషఫుల్ చేపడితే.. పార్టీలో తీవ్ర అసంతృప్తి జ్వాలలు రేగుతాయనే భయం అధిష్ఠానంలో ఉంది. ఇటీవల కర్ణాటక కాంగ్రెస్‌లోనూ, పార్టీ అంతర్గత రాజకీయంలోనూ చోటుచేసుకున్న పరిణామాలు, అసంతృప్తుల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని.. తెలంగాణలో ఉన్న శాంతిభద్రతలను, ప్రభుత్వ స్థిరత్వాన్ని దెబ్బతీసే సాహసం ఇప్పుడు చేయకూడదని హైకమాండ్ ఒక స్పష్టమైన ముగింపునకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పాలిటిక్స్ పక్కనపెట్టి, పాలనపై దృష్టి సారించాలని, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి వేగంగా తీసుకెళ్లాలని సూచించారు.

# మీ పెట్టుబడులకు రక్షణ

(మొదటి పేజీ తరువాయి)



అనుబంధ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు రేవంత్ వివరించారు. హైదరాబాద్ పరిధిలోని పరిశ్రమలను ఫ్యూర్ ప్రాంతానికి తరలిస్తామని స్పష్టం చేశారు. రేడియల్ రోడ్లు నిర్మిస్తామని.. పోర్టుకు అనుసంధానంగా రహదారులు అభివృద్ధి చేస్తామన్నారు. ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం పోర్టు వరకు 12 లేన్ల రహదారి నిర్మిస్తున్నామని తెలిపారు.

### రెట్టింపు ఆదాయం..

తెలంగాణ సంస్కృతి తమకు పెద్ద ఆస్తి అని.. హైదరాబాద్‌లో అన్ని రాష్ట్రాల ప్రజలున్నారని సీఎం చెప్పారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టిన దానికి రెట్టింపు ఆదాయం వస్తుందన్నారు. పారిశ్రామికవేత్తలు కోరిన వసతులు కలి?పస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిత్యం అందుబాటులో ఉంటారని చెప్పారు. పరిశ్రమల శాఖ మంత్రి రెండు నెలలకోసారి, తాను మూడు నెలలకోసారి అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. తెలంగాణను తమ సొంత ప్రాంతంగా భావించాలని సీఐఐ ప్రతినిధులకు సీఎం సూచించారు.

### డిమాండ్ ఉన్న కోర్సులే..

ఏఐ సునామీతో వైట్‌కాలర్ ఉద్యోగాలు పోతున్నందున తాము నైపుణ్యాభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పామని చెప్పారు. ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామని.. వాటిలో శిక్షణ పొందిన వారికి 100 శాతం ఉద్యోగాలు వచ్చాయన్నారు. డిమాండ్ ఉన్న కోర్సులనే బోధిస్తున్నామన్నారు. హైదరాబాద్‌లోని జీసీసీల్లో 200 కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయని చెప్పారు. డేటా సెంటర్లపై అమెజాన్ రూ. లక్ష కోట్లు, అదానీ రూ. 35 వేల కోట్లు పెట్టుబడి పెడుతున్నాయని వివరించారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు రామకృష్ణారావు, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య, సీఐఐ ఉత్తరాది వైస్ చైర్మన్ శారదా సూరి మార్వా తదితరులు పాల్గొన్నారు.

### పారిశ్రామిక విధానాలకు ఆకర్షితులమయ్యాం..

తెలంగాణ పారిశ్రామిక విధానాలు చాలా బాగున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలు, ఇస్తున్న మద్దతుతో జీసీసీలు హైదరాబాద్‌కు క్యూ కడుతున్నాయి. పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం ఇక్కడ ఉంది. మౌలిక వసతులు, ప్రభుత్వ సహాయ సహకారాలు మెరుగ్గా ఉండటంతోనే సమావేశానికి హైదరాబాద్‌ను ఎంచుకున్నాం. ఇక్కడ అధ్యయనం చేసేందుకు వచ్చాం.

**- పునీత్ కౌరా, సీఐఐ ఉత్తరాది చైర్మన్**

# పార్లమెంట్ పవిత్రతను కాపాడండి

## లేదంటే కఠిన చర్యలు తీసుకుంటాం

- లోక్‌సభలో విపక్ష ఎంపీలపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం
- రాజ్యసభలోనూ విపక్షాలను తప్పుపట్టిన చైర్మన్ రాధాకృష్ణన్
- ఉభయ సభలు సోమవారానికి వాయిదా

న్యూఢిల్లీ: పార్లమెంట్ ఉభయ సభల్లో విపక్ష సభ్యులు వ్యవహరిస్తున్న తీరుపై సభాధ్యక్షులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభా కార్యక్రమాలను పదేపదే అడ్డుకోవడం, విభిన్న వేషధారణల్లో సభకు హాజరు కావడంపై సభ్యులకు హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం లోక్‌సభలో ప్రశ్నోత్తరాలు మొదలైన వెంటనే ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడిపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వారి వ్యవహార శైలిని స్పీకర్ ఓం బిర్లా తప్పుపట్టారు. ప్రశ్నోత్తరాల సమయం సభ్యులకు అత్యంత ముఖ్యమైనదని, ఉద్దేశపూర్వకంగా సభా కార్యక్రమాలను అడ్డుకోవడం సరికాదని స్పష్టం చేశారు. "సభలో అర్థవంతమైన చర్చలు, సంభాషణల కోసం ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నారు. సభ గౌరవం, పవిత్రతను కాపాడటం ప్రతి సభ్యుడి బాధ్యత"అని తేల్చిచెప్పారు. సభలో ప్లకార్డులు, బ్యానర్లు తీసుకురావడం పార్లమెంట్ సంప్రదాయాలు, మర్యాదలకు విరుద్ధమని పేర్కొన్నారు. అలాంటి చర్యలను దూరంగా ఉండాలని సూచించారు. ఇదే సమయంలో కొందరు సభ్యులు వేషధారణ మార్చుకుని సభకు రావడంపైనా స్పీకర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "పార్లమెంట్ గౌరవానికి భంగం కలిగించేలా వేషాలు వేసుకుని రావడం తగదు. సభ పవిత్రత, గౌరవాన్ని కాపాడడం అందరి బాధ్యత. ఇటువంటి చర్యలు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటాం"అని హెచ్చరించారు.

### సభ్యుల హక్కులను హరించొద్దు

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ వాద్రా తన ప్రశ్న అడగడానికి నిలుచున్నప్పటికీ, ప్రతిపక్షాల ఆందోళన కొనసాగడంతో ప్రశ్నోత్తరాలు జరగలేదు. స్పీకర్ స్పందిస్తూ.. "ప్రియాంక గాంధీ ప్రశ్న అడగడానికి సిద్ధంగా ఉన్నారు. అయినా సభను అడ్డుకోవడం సభ్యుల హక్కులను హరించడమే అవుతుంది"అని స్పష్టంచేశారు. అయినప్పటికీ విపక్షాల ఆందోళన ఆగకపోవడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. సభ పునఃప్రారంభమైన తర్వాత విపక్షాల ఆందోళన మధ్యే ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఆఫ్ బర్త్స్ అండ్ డెత్స్(సవరణ) బిల్లు--2026ను ప్రవేశ పెట్టింది. విపక్ష ఎంపీలు నినాదాలు చేస్తుండడంతో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అభ్యంతరం తెలిపారు. ప్రతిపక్ష తీరును ఖండించారు. ప్రతిపక్షాల నిరసనలు కొనసాగడంతో స్పీకర్ సభను సోమవారానికి వాయిదా వేశారు.

### ఎగువ సభలోనూ అదే నిరసన

రాజ్యసభలోనూ నిరసనల పర్వం కొనసాగింది. విపక్షాలపై చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ మండిపడ్డారు. "మీరు మాట్లాడేది వినాలని అందరూ కోరుకుంటున్నారు. మీరు మాత్రం ఎవరి మాటా వినడానికి ఇష్టపడం లేదు. ఇది ముమ్మాటికీ తప్పే. అది నియంతృత్వం. మీరు ప్రజాస్వామ్య విలువలకు గౌరవం ఇవ్వడం లేదు. మీరు ఇతరులు చెప్పేది సైతం వినాలి"అని విపక్షాలకు సూచించారు. ఈ సమయంలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేకు మాట్లాడే అవకాశం ఇవ్వగా, ఆయన రూల్ 267కింద విద్యార్థులపై పోలీసుల దాడి అంశాన్ని ప్రస్తావిస్తుండగానే చైర్మన్ సభను సోమవారానికి వాయిదా వేశారు.

### విరాళాల చోరీపై వినూత్న నిరసన

అయోధ్య రామాలయ విరాళాల చోరీపై విపక్షాలు పార్లమెంట్ మకర ద్వారం వద్ద వినూత్న రీతిలో నిరసన తెలిపాయి. స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్ కాషాయ వస్త్రాలు ధరించి హిందూ పూజారి వేషంలో విరాళాల పెట్టెతో వీధి నాటకం తరహాలో నిరసనకు దిగారు. హుండీ సొమ్ము వ్యవహారంలో జరిగిన అక్రమాలను ప్రతీకాత్మకంగా చూపించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రతిపక్ష నేతలు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా




ఈ నిరసనలో పాల్గొని, విరాళాల పెట్టెలో డబ్బులు వేశారు. ఆయనతోపాటు కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార?టల ఎంపీలు సైతం నిరసనలో పాలుపంచుకున్నారు. విరాళాల చోరీపై పార్లమెంట్‌లో చర్చ నిర్వహించాలంటూ నినాదాలతో హోరెత్తించారు.

### లోక్‌సభలో జనన, మంల(సవరణ) బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ: జనన మరణాల రిజిస్ట్రేషన్ (సవరణ) బిల్లు--2026ను లోక్‌సభ శుక్రవారం ఆమోదించింది. జూలై 20న జరిగిన పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై పోలీసులు చర్యలకు వ్యతిరేకంగా సభలో ప్రతిపక్షాలు నిరసనలు తెలియజేస్తుండగా, ఎలాంటి చర్చ లేకుండానే ఈ బిల్లును ఆమోదించారు. హోంమంత్రి అమిత్ షా సభకు హాజరుకావాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు కొందరు వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేస్తుండగా, బిల్లు మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. జనన మరణాల నమోదు చట్టం--1969లో పలు సవరణలు చేస్తూ ఈ బిల్లును రూపొందించారు. జననం లేదా మరణం జరిగిన రెండు సంవత్సరాల తర్వాత చేసే రిజిస్ట్రేషన్లకు జ్యుడీయల్ మేజిస్ట్రేట్(మొదటి తరగతి) నుంచి ఉత్తర్వును తప్పనిసరి చేయడం ద్వారా జనన మరణాల ఆలస్య రిజిస్ట్రేషన్‌ను మరింత కఠినతరం చేయాలని ఈ బిల్లు సూచిస్తోంది.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం

జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 30.**



పోలీసు శాఖలో దీర్ఘకాలం పాటు అంకితభావంతో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న పోలీసు అధికారులను జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు శాఖలో పనిచేయడం అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాకుండా సమాజానికి సేవ చేసే గొప్ప బాధ్యత అని అన్నారు. ఉద్యోగ జీవితమంతా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమించిన అధికారుల సేవలు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనేది సేవలకు ముగింపు మాత్రమేనని, జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది అని పేర్కొన్నారు. రిటైర్ అవుతున్న అధికారులు తమ అనుభవాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా వినియోగించుకోవాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన అధికారులు బి. ఆనందం (ఏఎస్ఐ), ఎమ్. శ్రీనివాస్ (ఏఎస్ఐ), జి.రవి (హెడ్ కానిస్టేబుల్) లను జిల్లా ఎస్పీ గారు శాలువా కప్పి, జ్ఞాపికలు అందజేసి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి వారి సేవలను అభినందించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు కూడా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగ కాలంలో అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన అధికారులు మాట్లాడుతూ.. పోలీసు శాఖలో పనిచేసిన ప్రతి రోజు తమ జీవితంలో ఒక మధుర జ్ఞాపకమని పేర్కొన్నారు. తమ సేవా కాలంలో సహకరించిన జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, సహోద్యోగులు, సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు శాఖలో పనిచేసే అవకాశం లభించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా సమాజానికి తమవంతు సేవలు అందిస్తామని అన్నారు. అనంతరం పదవి విరమణ పొందిన అధికారులను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, ఎస్.ఐ శ్రీకాంత్ సిబ్బంది మరియు రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ITDR డ్రైవింగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను సందర్శించిన జపాన్ ప్రతినిధులు

### జపాన్‌కు డ్రైవర్ల శిక్షణపై భాగస్వామ్యం దిశగా అడుగులు

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) జులై 31**

తంగళ్ల పల్లి మండలం బాద్దెనపల్లి ×ుణ= డ్రైవింగ్ ట్రైనింగ్ లో డ్రైవర్లను తీర్చిదిద్దే లక్ష్యంతో హనా విస్టా కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణలోని ×ుణ= డ్రైవింగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌తో దీర్ఘకాలిక భాగస్వామ్య అవకాశాలను పరిశీలించేందుకు సంస్థ ప్రతినిధులు జూలై శుక్రవారం రోజున సైట్ విజిట్ నిర్వహించారు. ఇట్టి పర్యవేక్షణ సంస్థ సీఈఓ సయూరి మత్సునో తెలంగాణ ఐఏఎస్ అధికారి హరి ప్రసాద్‌కు ఆదేశానుసరం ,పర్యావక్షించారు. డ్రైవింగ్ శిక్షణ విధానం, మౌలిక సదుపాయాలు, శిక్షణ పరికరాలు, నిర్వహణ ప్రమాణాలు, మొత్తం శిక్షణ వాతావరణాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే, భారతీయ ప్రొఫెషనల్ డ్రైవర్లకు జపాన్‌లో ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పరస్పర సహకారంపై చర్చించి, దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని ఏర్పరచుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ భాగస్వామ్యం అమల్లోకి వస్తే తెలంగాణ యువతకు జపాన్‌లో ఉపాధి అవకాశాలు మరింత విస్తరించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇట్టి పర్యవేక్షణలో జిల్లా రవాణాశాఖ అధికారి దేవునూరి శ్రీనివాస్, మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీధర్, ఐటీడీర్ ప్రిన్సిపాల్ దొరయ్ మురుగన్ పాలుగోన్నారు.



## మహాలక్ష్మి ఆలయం వద్ద దెబ్బతిన్న రహదారికి సకాలంలో మరమ్మతులు - స్థానికుల హర్షం

**కోరుట్ల జూలై 31 (ప్రజాతీర్పు)**

కోరుట్ల పట్టణంలోని మహాలక్ష్మి ఆలయం వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రహదారి దెబ్బతిని, ఆలయానికి వచ్చే భక్తులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను గుర్తించిన మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్, మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర మరియు మూడో వార్డు కౌన్సిలర్ లక్ష్మీనారాయణ వెంటనే స్పందించి రహదారి మరమ్మతు పనులు చేపట్టించారు. సకాలంలో పనులు పూర్తి చేయడంతో మహాలక్ష్మి ఆలయానికి వెళ్లే భక్తులు, స్థానిక ప్రజలకు రాకపోకలు సులభమయ్యాయి. ప్రజల సమస్యను వెంటనే పరిష్కరించిన మున్సిపల్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.



## సింగీతం జలాశయంలో నుంచి నీటి విడుదల

**మహమ్మద్ నగర్ /జులై 31( ప్రజా తీర్పు )**

నిజాంసాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా నిర్మించిన సింగీతం రిజర్వాయర్‌లో శుక్రవారం నీటిమట్టం 416.050 మీటర్లు నమోదైనట్లు ప్రాజెక్టు ఏఈఈ సాకేత్ తెలిపారు. పూర్తి నీటిమట్టం 416.550 మీటర్లు కాగా, ప్రస్తుతం రిజర్వాయర్‌లోకి 663 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైనట్లు వెల్లడించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు రిజర్వాయర్‌కు వచ్చిన 663 క్యూసెక్కుల నీటినే నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువకు వదిలినట్లు అధికారులు తెలిపారు.

## ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో కీలకం

- దేవాపూర్ ఎస్ఐ గంగారం

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 31**



ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమని మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ ఎస్ఐ గంగారం అన్నారు. శుక్రవారం కాసిపేట మండలంలోని కొండాపూర్ యాపలో స్థానిక సర్పంచ్, వ్యాపారులు సంయుక్తంగా నాలుగు పాత సీసీ కెమెరాలను మరమ్మత్తు చేయించడంతో పాటు మరో మూడు నూతన సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ గంగారం మాట్లాడుతూ, నేరాల నివారణ, నేరస్థుల గుర్తింపు, ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజల భద్రతలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గ్రామాలు, వ్యాపార సముదాయాలు, ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాల నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రతాభావం పెరుగుతుందన్నారు. ప్రజల భద్రత కోసం ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టిన స్థానిక సర్పంచ్‌తో పాటు వ్యాపారులను ఎస్ఐ ప్రత్యేకంగా,అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రతి గ్రామం, ప్రతి వ్యాపార సంస్థ తమ పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలీసు శాఖకు ప్రజల సహకారం ఉంటే నేరాలను మరింత సమర్థవంతంగా అరికట్టవచ్చని ఎస్ఐ గంగారం పేర్కొన్నారు.



## నేరాల నియంత్రానికే కమ్యూనిటీ కాంటాక్ట్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 31**

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం మంచిర్యాల జిల్లా దేవాపూర్ ఎస్సై గంగారం ఆధ్వర్యంలో దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేగులగూడ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 30 బైక్‌లను, 5 ఆటోలను తనిఖీ చేసి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించారు మరియు ఈ సందర్భంగా ఎస్సై గంగారం మాట్లాడుతూ,సైబర్ మోసాలు మరియు సోషల్ మీడియా మోసపూరిత ప్రకటనల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులు ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు మరియు బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. ఫేక్ కాల్స్,ఫిషింగ్ సందేశాలు,సోషల్ మీడియా మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన,కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,హెల్మెట్ ధరించడం,సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరి అని,మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 సేవలను వినియోగించాలని తెలిపారు. గంజాయి మరియు మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రజలందరూ భాగస్వాములు కావాలని,గంజాయి మరియు డ్రగ్స్ వినియోగం ఆరోగ్యానికి మరియు సమాజానికి హానికరమని వివరించారు. యువత ఈ అలవాట్లకు దూరంగా ఉండాలని,అనుమానాస్పద కార్యకలాపాలను పోలీసులకు వెంటనే తెలియజేయాలని కోరారు. ప్రస్తుతం స్వీయరక్షణ మరియు నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరమని,తెలిపారు. గ్రామాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాల్లో అలాగే ఇళ్ల వద్ద సీసీ, కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను తగ్గించవచ్చని, భద్రతను పెంచవచ్చని వివరించారు. పోలీసులు ప్రజల్లో భద్రతపై అవగాహన పెంపొందించడం మరియు నేరాలను నివారించడం లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గంగారం మరియు సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టుకు భూనిర్వాసితులు

**హుస్నాబాద్ జులై 31 రవీందర్ ప్రజా తీర్పు**



గౌరవెల్లి రిజర్వాయర్ లో ముంపుకు గురై గుడాటిపల్లిలో భూములు, ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులు సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్లు భూ నిర్వాసిత బాధితులలో ఒకరైన బద్దం శంకర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 29 నశ్రీ సుప్రీంకోర్టు, ప్రభుత్వానికి అనుకూలంగా ఓఎం ఆఫీస్ మెమొరాండం రద్దు చేసిన సందర్భంగా కేసును పునః సమీక్షించాలని కేసు వేయనున్నట్లు తెలిపారు. తమకు రావాల్సిన 30 ఎకరాల భూముల పరిహారం, అందులో ఉన్న బావులు, కట్టడాలకు పరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజిలు, అందరికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కింద రూ. 5 లక్షలు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నందున తీర్పును హోల్డ్ లో పెట్టాలని కోరనున్నట్లు వెల్లడించారు. సుప్రీంకోర్టు న్యాయవాదులు, పర్యావరణ వేత్తల సలహాలు తీసుకొని తీర్పు కాపీ వచ్చిన తర్వాత దానిని అధ్యయనం చేసి ఆర్టికల్ 137 ప్రకారం రివ్యూ పిటిషన్ ( క్యూరేషన్ పిటిషన్ ) వేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం పరిహారాలు ఇవ్వకుండా ఎన్నో ఇబ్బందులు పెట్టిందని, ఈ ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగుతుందనుకుంటే అలాంటి పరిస్థితులు కనబడడం లేదు కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం మొండిగా వ్యవహరించకుండా నిర్వాసితులతో చర్చలు జరిపి అన్ని ప్రాజెక్టుల నిర్వాసితులకు ఇచ్చిన విధంగా న్యాయమైన పరిహారం ఇచ్చి ప్రాజెక్టు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## మందమర్రి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 31**



వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్, బెల్లంపల్లి సబ్‌డివిజన్‌లోని మందమర్రి పోలీస్ స్టేషన్‌ను బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, స్టేషన్‌లోని వివిధ రకాల కీలక రికార్డులు, శాంతిభద్రతల నిర్వహణకు సంబంధించిన ఫైళ్లను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిర్యాదులు,కేసులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని, సీసీటీఎన్ఎస్‌లో నమోదులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. కోర్టులతో సమన్వయంతో పనిచేసి ఎక్కువ కేసుల్లో శిక్షలు అమలయ్యేలా కృషి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు రక్షణ, భద్రత కల్పించడం పోలీసుల ప్రాథమిక విధి,బాధ్యత అని పేర్కొన్నారు. సిబ్బంది విధులను నిరంతరం పర్యవేక్షిస్తూ,వారు సమర్థవంతంగా పనిచేసేలా వారి నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై నేరాల నివారణకు కృషి చేయాలని అన్నారు. ఈ తనిఖీలో మందమర్రి సీఐ పి. రమేష్, మందమర్రి ఎస్ఐ నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘన నివాళులర్పించిన చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి రామానంద్

**నర్సంపేట టౌన్ జూలై 31 ప్రజా తీర్పు**



నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం, నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, సీనియర్ రాజకీయ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీతో రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ పార్టీలో చేరి వరంగల్ జిల్లాలో ఉద్యమ నేతగా విశేష గుర్తింపు పొందిన పెద్ది సుదర్శన్ రెడ్డి ఇలా గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరం అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా మరియు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాలకు రోడ్లు తెగిపోవడంతో పరిస్థితిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

- వరద మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 30.**



జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో రహదారులు దెబ్బతిన్న నేపథ్యంలో ధర్మపురి మండలం నర్సయ్యపల్లి -- కొత్త కొరండ్లపల్లి, మధ్య కల్వర్టులు తెగిపోవడంతో పాటు ఆకసాయిపల్లి -- నాగారం గ్రామాల మధ్య రోడ్‌డ్యామ్ బ్రేచ్ కావడంతో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. దెబ్బతిన్న కల్వర్టు, రోడ్‌డ్యామ్ ప్రాంతాలను సందర్శించి నష్టాన్ని అంచనా వేయాలని, తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ రాకపోకలు సాగించవద్దని, ప్రమాదకర ప్రాంతాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, పోలీసు మరియు రెవెన్యూ శాఖల సమన్వయంతో రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా బుద్దేశ్ పల్లి గ్రామ పరిధిలోని చెరువు మత్తడిని పరిశీలించి వరద ఇన్ ఫ్లో పరిస్థితి గురించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్తంభంపల్లి పెద్ద చెరువుకు పొంచి ఉన్న ప్రమాదం

- చెరువు కట్ట తెగితే ఐదు గ్రామాలకు ముప్పు

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) జులై 31 :**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని స్తంభంపల్లి గ్రామ పెద్ద చెరువుకు పెను ప్రమాదం పొంచి ఉంది. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ ముసురు వర్షాల నేపథ్యంలో వరద తాకిడితో చెరువంతా ఇప్పటికే నిండిపోయి మత్తడి నుండి నీరు ప్రవహించినప్పటికీ, పైనుండి వరదతాకిడి ఎక్కువ కావడంతో ఏ క్షణాన కట్ట తెగుతుందోనని గ్రామ ప్రజలంతా బెంబేలెత్తిపోతున్నారు. ప్రమాదవశాత్తు చెరువు కట్ట తెగితే స్తంభంపెల్లి గ్రామం తో పాటు పరిసర గ్రామాలైన వెంకటాపూర్, కుమ్మరిపల్లె, వెల్గటూర్ కోటిలింగాల గ్రామాలు సైతం జలదిగ్బంధంలో చిక్కుకునే ప్రమాదం పొంచి ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరంలోనే అధిక వర్షాలకు చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉండడంతో, గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు చెరువు కట్టను సందర్శించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు తాత్కాలికంగా చెరువు కట్టకు ప్రమాదపుటంచున ఇసుక బస్తాలు వేసి చేతులు దులుపుకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అప్పుడే చెరువు కట్ట తెగిపోకుండా శాశ్వత మరమ్మత్తులు చేయించి ఉంటే, ప్రస్తుతం ఈ పరిస్థితి ఉత్పన్నం కాకపోయి ఉండేదని పలువురు గ్రామస్తులు భావిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి స్తంభంపల్లి చెరువు కట్ట తెగిపోకుండా శాశ్వత మరమ్మత్తులు చేయించి ఆదుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

### స్థంభంపల్లి పెద్దచెరువుకు ప్రస్తుతం ముప్పు లేదు – జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

వెల్గటూర్ మండలం స్థంభంపల్లి పెద్దచెరువును జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. జూలై 29న మండలంలో 175.7 మి.మీ. భారీ వర్షపాతం నమోదు కావడంతో చెరువుకు భారీగా వరద చేరింది. గతంలో తూము సమీపంలో ఏర్పడిన సింక్‌హోల్ ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. గతంలో ఏర్పాటు చేసిన ఇసుక బస్తాలు సురక్షితంగా ఉన్నాయని చెరువు కట్ట, తూముకు ప్రస్తుతం ఎలాంటి ముప్పు లేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో సమస్య తలెత్తకుండా శాశ్వత రక్షణ చర్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



## అశ్రు నయనాల మధ్య పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్ర

- వేలాదిగా తరలివచ్చిన అభిమానులు

**నర్సంపేట, జూలై 31 (ప్రజా తీర్పు)**

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్ర శుక్రవారం అశ్రునయనాల మధ్య అత్యంత విషాదకర వాతావరణంలో జరిగింది. ఆయన పార్థివదేహాన్ని చివరిసారిగా దర్శించుకునేందుకు వేలాది మంది అభిమానులు, పార్టీ శ్రేణులు, ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనంగా నివాళులర్పించారు. అంతిమయాత్రలో "పెద్ది సుదర్శన్ రెడ్డి అమర్ రహే" అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఆయన పార్థివదేహాన్ని పూలతో అలంకరించిన వాహనంలో ఊరేగిస్తూ ప్రజలు కన్నీరుమున్నీరయ్యారు. అడుగడుగునా ప్రజలు పుష్పగుచ్ఛాలు సమర్పించి తమ అభిమాన నాయకుడికి తుది వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలోనూ, నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిలోనూ పెద్ది సుదర్శన్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ప్రజల మధ్య ఉండే నాయకుడిగా, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వ్యక్తిగా గుర్తు చేసుకున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆకస్మిక మరణంతో నర్సంపేట నియోజకవర్గంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులకు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## బ్రాహ్మణ సంక్షేమ సంఘాల సమావేశం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

**పటాన్ చేరు, జూలై 31 ( ప్రజాతీర్పు ప్రతినిధి)**



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో వివరాలు సమర్పించని ప్రతి ఓటరు తమ బాధ్యతగా వెంటనే వివరాలు అందించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. నియోజకవర్గ పరిధిలోని బ్రాహ్మణ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం వరకు నియోజకవర్గ వ్యాప్తంగా 64.65 శాతం మాత్రమే నమోదు కావడం జరిగిందని తెలిపారు. బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో దేవాలయాలకు వచ్చే భక్తులతో పాటు పరిచయం ఉన్న ప్రతి ఒక్కరికి ఎస్ఐఆర్ అంశంపై అవగాహన కల్పించడంతోపాటు. ప్రక్రియలో పాల్గొనేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి ఓటు అత్యంత కీలకమని అన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ముగియడానికి మరో 10 రోజుల సమయం ఉన్నందున అర్హులైన ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని బ్రాహ్మణుల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు బ్రాహ్మణుల కోసం ఫంక్షన్ హాల్ నిర్మించి అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కౌన్సిలర్ అంతిరెడ్డి, బండి శంకర్, బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కి ఘన నివాళులు

డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట టౌన్ జూలై 31 ప్రజా తీర్పు**

నర్సంపేట ప్రజలకు నిస్వార్థ సేవలందించిన మాజీ శాసనసభ్యులు, ప్రజా నాయకులు బిపెద్ది సుదర్శన్ రెడ్డి పార్థివదేహానికి నర్సంపేటలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమం నుండి నర్సంపేట అభివృద్ధి వరకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. ప్రజా సమస్యలపై ఆయన చూపిన చిత్తశుద్ధి, నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శం. ఆ మహానేత ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.



## అమరుడు.. కామ్రేడ్ లింగన్న ప్రజా సేవకుడు

- న్యూ డెమోక్రసీ శ్రేణుల ఘన నివాళులు

**(పగడాలరామారావు. ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి)జూలై 32**

గార్ల .. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ప్రతిఘటన ఉద్యమ నేత కామ్రేడ్ పూనం లింగన్న అంచలంచలుగా ఎదిగి, ప్రజా సమస్యల సాధన కోసం శ్రేణులతో కలిసి ఉద్యమించాడని ఆ పార్టీ మండల కార్యదర్శి నాయకులు జి సక్రు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అమరుడు కామ్రేడ్ లింగన్న ఏడవ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనతో పాటు శ్రేణులు నివాళులు అర్పించారు. లింగన్న గ్రామంలో యువజన సంఘంలో గ్రామ నాయకులుగా పార్టీలో కొనసాగి సమయంలో ప్రజా ప్రతినిధుల వైరుధ్యాల తోటి లింగన్న 1997లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ దళములు చేరి తల కమాండర్ తో పాటుగా అంచలంచలుగా ఎదిగి ప్రజాసేవలు అందించాడని ఆయన సేవలను కొనియాడారు. లింగన్న ఏ ఆశయ సిద్ధి కోసం ఉద్యమంలో చేరి ప్రాణాలు అర్పించారని ఆయన ఆశయ సాధన కోసం శ్రణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బానోతు మంగీలాల్ నాయక్ మండల నాయకులు సూత్రపు మనోహర్ టైలర్, తాళ్లూరి లక్ష్మీనరసయ్య రాములు కుమార్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఖిలా వనపర్తి సోలార్ ప్లాంట్‌ను వచ్చే వారం ప్రారంభించాలి

- ఎలిగేడు గోదాం నిర్మాణ పనులను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 31**



ధర్మారం మండలంలోని ఖిలా వనపర్తి గ్రామంలో నిర్మాణం పూర్తయిన సోలార్ ప్లాంట్‌ను వచ్చే వారం ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. అలాగే ఎలిగేడు మండలంలో ప్రతిపాదిత 15 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంగల గోదాం నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు త్వరితగతిన పూర్తి చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. శుక్రవారం కలెక్టర్ ఖిలా వనపర్తి గ్రామంలోని సోలార్ ప్లాంట్‌ను పరిశీలించి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లను ఆలస్యం లేకుండా పూర్తి చేసి వచ్చే వారం ప్లాంట్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఎలిగేడు మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) ఆధ్వర్యంలో నిర్మించనున్న 15 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంగల గోదాం నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. గోదాం నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగంగా పూర్తి చేసి, నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఆధునిక నిల్వ సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో చేపడుతున్న ఈ గోదాం నిర్మాణాన్ని నిర్ణీత గడువులో నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని, పనుల అమలులో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఓ శ్రీమాల, ధర్మారం తహసీల్దార్ శ్రీనివాస్, ఎలిగేడు తహసీల్దార్ యాకన్న, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కోరుట్లలో పురాతన మైసమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి సహకరించాలి

**కోరుట్ల జూలై 31 (ప్రజాతీర్పు)**

కోరుట్ల పట్టణంలోని గడి బురుజుల వద్ద వందల ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ గడి మైసమ్మ తల్లి దేవాలయాన్ని పునర్నిర్మించాలని బీజేపీ నాయకులు కోరారు. ఆలయ పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో పాటు ఆలయం నిర్లక్ష్యానికి గురైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హిందువుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ఉన్న మైసమ్మ తల్లి ఆలయాన్ని పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు, కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్‌లను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ, జగిత్యాల జిల్లా ఎండోమెంట్ ధార్మిక సెల్ కన్వీనర్ మాడవేణి నరేష్, జిల్లా కార్యదర్శి సుధావేని మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి కృష్ణ, గిన్నెల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శులు మ్యకల గణేష్, ఎర్ర రాజేందర్, చెట్లపల్లి సాగర్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు దమ్మ సంతోష్ రెడ్డి, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు బెక్కం అశోక్ పాల్గొన్నారు.



## టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయం వి బి జి రామ్ జి ఉద్యోగుల నిరసన

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) జులై 31**

టేకులపల్లి :తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం సాధన కొరకు రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయం వి బి జి రామ్ జి ఉద్యోగులు శాంతియుత నిరసన చేపట్టారు. ముఖ్య డిమాండ్లు: పే స్కేల్ వెంటనే అమలు చేయాలిఅర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించాలిఉద్యోగుల బదిలీలు వెంటనే చేపట్టాలిమితిమీరిన పని వత్తిడిని తగ్గించాలిఖాళీ పోస్టులను వెంటనే భర్తీచేయాలిప్రభుత్వం, ఉన్నతాధి కారులు స్పందించి తమ డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధనపు కార్యక్రమ అధికారి .కాళంగి శ్రీనివాస్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ఎం. తిరుపతి, టి. ఏ .లు బీముడు, వెంకట రమణ, సురేష్, చాంద్ మాల్, స్వప్న ఈశ్వరి కంప్యూటర్ ఆపరేటర్ లు సురేష్, అరుణా పాల్గొన్నారు.



## ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలి
- ఆర్డీవోకు బీసీ యువజన సంఘం వినతి

**కోరుట్ల జూలై 31 (ప్రజాతీర్పు)**

విద్యార్థుల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయడంతో పాటు, పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించాలని కోరుతూ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో కోరుట్ల ఆర్డీవో ఎల్. జీవాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు నీలం వెంకటేష్ సంయుక్త పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి షికారి గోపికృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను జిల్లా, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను కోరారు. 14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూ. 8,000 కోట్ల ఫీజు బకాయిలను యుద్ధప్రాతిపదికన విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించాలని, కొత్త విధానాలతో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు. విద్యార్థుల హక్కు విద్య -- ఫీజు రీయింబర్స్‌మెంట్ మా హక్కు" అని నినదిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా తక్షణమే బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ సీనియర్ నాయకులు నిమ్మల రంజిత్ కుమార్ సురేందర్ పట్టణ అధ్యక్షులు ఏనుగందుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గురిజాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కి ఘనంగా నివాళులు అర్పించిన గ్రామ కమిటీ.

**నర్సంపేట టౌన్ జులై 31 ప్రజా తీర్పు**



నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం చెందగా వారిని ఆత్మకు శాంతి చేకూరాలని వారికి నివాళులు అర్పిస్తూ గురిజాల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీ ఎత్తున గురిజాల సెంటర్ కు చేరుకొని నివాళులు అర్పించారు. పెద్దన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి సంతాప సూచకంగా పాఠశాల బందు పాటించాలని విజ్ఞప్తి చేశారు.



## వెంకటాపూర్ స్మశాన వాటికలో లక్షల విలువైన ప్రభుత్వ సామగ్రి చోరీ

- నిందితులను వెంటనే పట్టుకోవాలని గ్రామస్థుల డిమాండ్

**మంథని, జూలై-31 (ప్రజాతీర్పు)**

మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలోని మానేరు ఒడ్డున ఉన్న స్మశాన వాటికలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నిధులతో ఏర్పాటు చేసిన లక్షల రూపాయల విలువైన ప్రభుత్వ సామగ్రి చోరీకి గురికావడం తీవ్ర కలకలం రేపింది. వైకుంతధామంలో రాత్రి వేళల్లో లేదా విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో చుట్టుపక్కల గ్రామాల్లో మరణించిన వారి మృతదేహాలను భద్రపరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా డీప్ ఫ్రీజర్, శివపీఠికను ఏర్పాటు చేసింది. వీటికి నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు లక్షల రూపాయల వ్యయంతో సోలార్ ప్యానళ్లు, బ్యాటరీలు, చార్జింగ్ సిస్టమ్‌ను అమర్చింది. అయితే గ్రామంలో గంజాయి, మద్యం తదితర మత్తు పదార్థాలకు బానిసైన కొందరు వ్యక్తులు స్మశాన వాటికలో ఎవరు లేని సమయాన్ని ఆసరాగా చేసుకుని సోలార్ ప్యానళ్లు, బ్యాటరీలు, చార్జింగ్ సిస్టమ్‌ను దొంగిలించినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రజల అవసరాల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ ధ్వంసం కావడంతో అత్యవసర పరిస్థితుల్లో మృతదేహాలను భద్రపరచడం కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పోలీసులు, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి దర్యాప్తు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. గతంలో అటవీశాఖ అధికారులు అడవి జంతువుల తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన సోలార్ బోర్ పంపు మోటారును దొంగిలించిన వారే ఈ చోరీకి కూడా పాల్పడి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మత్తు పదార్థాలకు బానిసై ప్రభుత్వ ఆస్తులను లక్ష్యంగా చేసుకుంటున్న నిందితులను వెంటనే గుర్తించి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, దొంగిలించిన సామగ్రిని రికవరీ చేసి స్మశాన వాటికకు రక్షణ చర్యలు కల్పించాలని గ్రామస్థులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.



## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

- ప్రత్యామ్నాయ పంటల సాగుపై అధికారుల సూచనలు

**రామడుగు, జూలై 31 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండలంలోని గుండి గ్రామపంచాయతీలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి యాజమాన్య పద్ధతులు, ఆయిల్ పామ్ సాగు అవకాశాలపై శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ డి. రాజమల్లు, మండల వ్యవసాయ అధికారి ఎం. ప్రభావతి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, వాతావరణ శాఖ సూచనల మేరకు రైతులు ముందస్తుగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ప్రస్తుతం రెండు మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నప్పటికీ వాటిని ఆధారంగా చేసుకుని వరి సాగుకు తొందరపడవద్దని, నీటి లభ్యతను అంచనా వేసుకుని మాత్రమే పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ శాస్త్రీయ నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలని రైతులకు సూచించారు. అలాగే ప్రతి రైతు తన కుటుంబ అవసరాలకు అవసరమైన ఆహార పంటలను స్వయంగా సాగు చేసుకోవాలని అధికారులు సూచించారు. అనంతరం ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సాగు విధానాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గుండి గ్రామ సర్పంచ్ గుమ్మడి మల్లేశం, వ్యవసాయ విస్తరణ అధికారి అనంతరాజ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మూడు నెలల రేషన్ పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి

- రేషన్ కార్డుల వఖ్జ – తేదీ పొడిగింపు
- జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద

**(వంజరపు ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) జులై 31**



మెదక్ జిల్లా పరిధిలోని అన్ని రేషన్ కార్డుదారులకు తెలియజేయునది ఏమనగా, ప్రభుత్వం ఆగస్టు, సెప్టెంబర్ మరియు అక్టోబర్--2026 నెలలకు సంబంధించిన మూడు నెలల బియ్యం కోటాను ఒకేసారి పంపిణీ చేస్తున్నది. కావున ప్రతి రేషన్ కార్డుదారుడు ఆగస్టు ఒకటో తారీకు నుండి నుండి తమ సమీప ఫెయిర్ ప్రైస్ షాప్‌కు వెళ్లి మూడు నెలల బియ్యం కోటాను తప్పనిసరిగా పొందవలెను. అదేవిధంగా, రేషన్ కార్డులోని ప్రతి సభ్యునికి 31.08.2026 లోపు వ-ఖ్జ పూర్తి చేయించుకోవాలి. చిన్నారుల వ-ఖ్జను ఐరిస్ డివైస్ ద్వారా సులభంగా పూర్తి చేయవచ్చు. మూడు నెలల బియ్యం కోటాను సకాలంలో పొందడంతో పాటు, కుటుంబ సభ్యులందరి వ-ఖ్జను తప్పనిసరిగా పూర్తి చేయించుకొని ప్రభుత్వ సేవలను నిరంతరంగా పొందగలరు. మెదక్ జిల్లా పరిధిలోని అన్ని ఫెయిర్ ప్రైస్ షాప్ (ఫ్రీూా) డీలర్లకు ముఖ్య సూచనలు మెదక్ జిల్లా పరిధిలోని అన్ని ఫ్రీూా డీలర్లు 01.08.2026 నుండి షాపులను నిర్ణీత సమయానికి తెరిచి, లబ్ధిదారులకు ఆగస్టు, సెప్టెంబర్ మరియు అక్టోబర్--2026 నెలలకు సంబంధించిన మూడు నెలల బియ్యం కోటాను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా పంపిణీ చేయవలెను. అలాగే, మీ షాపు పరిధిలో వ-ఖ్జ పెండింగ్‌లో ఉన్న ప్రతి లబ్ధిదారునికి వ్యక్తిగతంగా సమాచారం అందించి, 31.08.2026 లోపు 100% వ-ఖ్జ పూర్తి అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా చిన్నారుల వ-ఖ్జను ఐరిస్ (×తీఅం) డివైస్ ద్వారా పూర్తి చేయించాలి. ప్రతి గ్రామంలో చాటింపు (మైక్ అనౌన్స్‌మెంట్) ద్వారా మూడు నెలల బియ్యం పంపిణీ మరియు వ-ఖ్జ పూర్తి చేయవలసిన విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలి. ప్రతి రోజు వ-ఖ్జ పురోగతి మరియు బియ్యం పంపిణీని సమాంతరంగా నిర్వహిస్తూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించలని అని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# తిమ్మిడి సాయి వైద్యానికి రూ.35 వేల ఆర్థిక సాయం అందజేత..

- అంబేద్కర్ నగర్ యూత్

**(పగడాల రామారావు ప్రజాతీర్పు బయ్యారం మండల ప్రతినిధి) జులై 31**



బయ్యారం.అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి స్థానిక మండల కేంద్రంఎస్సీ కాలనీ వాసులు మానవతా దృక్పథంతో అండగా నిలిచారు. ఎస్సీ కాలనీకి చెందిన తిమ్మిడి వెంకటలక్ష్మి--వీరభద్రం దంపతుల చిన్న కుమారుడు తిమ్మిడి సాయి గత కొంతకాలంగా లివర్ ఇన్ఫెక్షన్‌తో తీవ్ర అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నాడు. సాయి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న హెచ్చు రమేష్ చలించిపోయి వైద్య ఖర్చులకు కుటుంబానికి కొంతైనా ఊరట కల్పించాలనే ఉద్దేశంతో కాలనీ పెద్ద మనుషుల మందుల గణేష్ సోమవరపు సుధాకర్ , సహకారంతో కాలనీ వాసులంతా తలా కొంత తోచినంత విరాళాలు సేకరించి రూ.35,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కాలనీ పెద్దమనుషులు మాట్లాడుతూ సాయి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించి, వారి కష్ట సమయంలో ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలచిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సాయి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని సాధారణ జీవితం గడపాలని కాలనీ వాసులు ఆకాంక్షించారు. అలాగే, సాయి వైద్యానికి మరింత ఆర్థిక సహాయం అవసరమైనందున దాతలు, మానవతావాదులు తమకు తోచినంత సహాయం అందించి ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. అనంతరం సహాయం పొందిన తిమ్మడి వెంకటలక్ష్మి వీరభద్రం బాధితుడు సాయి అంబెద్కర్ నగర్ కాలనీ వాసులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారస్తులు పెదవల్లి వినయ్ కుమార్ మరియు కాలనీ పెద్దమనుషులు మందుల గణేష్,సోమవరపు సుధాకర్, హెచ్చు రమేష్, జినక లక్ష్మణ్, తుడుం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు

- కుమార్తె వివాహానికి ఆహ్వాన పత్రిక అందజేత
- కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా భేటీ

**జుక్కల్ జులై 31 (ప్రజా తీర్పు )**

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శుక్రవారం తన కుటుంబ సభ్యులతో కలసి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన జ్యేష్ట కుమార్తె జోనీట వివాహ ఆహ్వానం వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వానించారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఆహ్వానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాదరంగా స్వీకరించారు. ఈ భేటీలో ఎమ్మెల్యే సతీమణి తోట అర్చనతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### కలెక్టరేట్ ఎదుట బీసీ విద్యార్థి సంఘం ధర్నా

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 31**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.8,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విద్యార్థుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్‌కుమార్ ఆదేశాల మేరకు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పోలోజు మహేష్ చారి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, జిల్లా అధ్యక్షుడు పోలోజు మహేష్ చారి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం విద్యార్థుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని, అలాంటి రాష్ట్రంలో ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో అనేక కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో ఉన్నత విద్య కోసం వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బకాయిలను విడుదల చేయక పోతే తమ సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు తగుళ్ల జనార్ధన్ యాదవ్, టీఆర్వీఎస్ జిల్లా అధ్యక్షులు మడిపెల్లి సాయితేజ, యశ్వంత్, మనోజ్, ఉమేష్, చింటు రమ్య, లక్ష్మి, ప్రణవి, నరేష్ సతీష్, శశిప్రీతం తదితరులు ఉన్నారు.




## సువర్ణ వనమాల ద్వాదశ దినకర్మలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, జూలై-31(ప్రజాతీర్పు)**

మంథని పట్టణంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు సహోదరి, మంథని మాజీ సర్పంచ్ స్వర్గీయ సువర్ణ చంటయ్య సతీమణి స్వర్గీయ సువర్ణ వనమాల ద్వాదశ దినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు హాజరై సువర్ణ వనమాల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు, రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కన్ సింగ్ ఠాగూర్, తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు సువర్ణ వనమాల సేవలను స్మరించుకుంటూ ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## అంటరానితనం నిర్మూలనకు కృషి చేయాలి

- ఎండపల్లి గిర్ధావర్ టి. అన్వేష్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు ఎండపల్లి) జులై 31:**



సమాజంలో అంటరానితనం నిర్మూల నకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎండపల్లి మండల గిర్ధావర్ తోడేటి అన్వేష్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చర్లపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిర్ధావర్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి, తన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పౌర హక్కులు సమానత్వం సౌభ్రాతృత్వం పై అవగాహన కల్పించారు. అంటరానితనం నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పడిదం లావణ్య- మొగిలి, ఐకెపి ఎపిఎం తులసిమాత, సీసీ శ్రీనివాస్, సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ ఎండపల్లి వార్డెన్ అప్సర్ , ఎమ్మార్సీ రాజా రాణి, పంచాయతీ కార్యదర్శి నవీన్, జిపిఓ సంజయ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఆయా దళిత సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్య హక్కును కాలరాస్తున్న ప్రభుత్వాలు.. విద్యార్థి శక్తిని ఏకం చేస్తాం: ఏఐఎస్ఎఫ్.

- విద్యార్థుల హక్కుల కోసం పోరాటమే లక్ష్యం
- శ్రీ నారాయణ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు ప్రారంభం".

**బోడుప్పల్ సర్కిల్, జూలై 31 (ప్రజాతీర్పు)**



ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో విద్యార్థుల హక్కుల పరిరక్షణ, నాణ్యమైన విద్య సాధన లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం బోడుప్పల్ సర్కిల్‌లోని పీర్జాదిగూడ డివిజన్ పరిధి శ్రీ నారాయణ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సభ్యత్వాలు అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ, దేశంలో విద్యారంగాన్ని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ, పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందకుండా పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని, విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, నాయకులు కృష్ణ, భరత్, అరవింద్‌తో పాటు కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లెక్కలున్న పక్కా కుంభకోణం

- ఎమ్మెల్యేకు దమ్ముంటే విజిలెన్స్ విచారణ జరిపించాలి.!
- మీ అందరి అవినీతి బయట పెడతా.
- ఆధారాలన్ని సిబిఐకి, ఈడీకి ఇస్తా
- మరోసారి బీజేపీ నేత సురేష్ రెడ్డి ఫైర్

**సుల్తానాబాద్ జూలై 31 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



పెద్దపల్లిలో వడ్ల కొనుగోలు,బియ్యం సేకరణ.. తరలింపులో అక్రమాలు వెలుగులోకి తెస్తా. ఈ కుంభకోణం గురించి ఎమ్మెల్యేకు తెలియదా?దమ్ము ఉంటే,నిజాయతీ ఉంటే విజిలెన్స్ విచారణ చేయాలి..రైతులను నిండా ముంచి వందల కోట్లు వెనకేసుకున్న రైస్ మిల్లులపై బీజేపీ నేత సురేష్ రెడ్డి శుక్రవారం మరోసారి నిప్పులు చెరిగారు. ఇటీవల పెద్దపల్లిలో ధాన్యం కొనుగోళ్లు, సీఎంఆర్ ధాన్యం తరలింపు అంశంలో 700 కోట్ల స్కామ్ జరిగిందని ఆధారాలతో సహా బయటపెట్టిన సురేష్ రెడ్డి తాజాగా కొన్ని రైస్ మిల్లులపై మళ్ళీ సంచలన ఆరోపణలు చేశారు. తనకు అవగాహన లేదంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులపై సురేష్ రెడ్డి నిప్పులు ఘాటుగా విమర్శలు చేశారు.. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మీద రైస్ మిల్లర్లకు ప్రేమ ఉంటే.. రైతులను నిండా ముంచుతారా అని ప్రశ్నించారు. సివిల్ సప్లై అధికారులు, రైస్ మిల్లర్లు, గోదాం నిర్వాహకులు చేసిన అవినీతిని తాను బయట పెడితే కొందరు రైస్ మిల్లర్లకు ఎందుకంత నొప్పి అంటూ ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే విజయ రమణారావుకు దమ్ముంటే పెద్దపల్లి నియోజకవర్గంలోని రైస్ మిల్లులో జరిగిన కుంభకోణాలపై విజిలెన్స్ ఎంక్వైరీ నిర్వహించి దొంగలపై కఠిన చర్యలు తీసుకునే దమ్ముందా అని సవాల్ విసిరారు. ఇటీవల 700 కోట్ల హమాలీ చార్జీల కుంభకోణంపై తాను బయటపెట్టిన ఆధారాలను చూసి గోదాం నిర్వాహకులు, అధికారులు, రైస్ మిల్లర్లలో వణుకు పుట్టిందని అన్నారు.

### రైతుల మధ్య చర్చకు వెళ్దామా?

పెద్దపల్లి నియోజకవర్గంలో కొనుగోలు జరిపిన మొదటి రోజు మాత్రమే బస్తాకు నలభై కిలోలు తూకం వేశారని, రెండో రోజు నుంచి ఒక బస్తాకు రెండు కిలోలు అదనంగా తూకం వేశారని సురేష్ రెడ్డి విమర్శించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లలో రైతులను నిండా ముంచలేదంటూ ఎమ్మెల్యే సహా కొందరు రైస్ మిల్లర్లు పబ్లిసిటీ చేస్తున్నారని, కానీ రెండో రోజు నుంచే క్వింటాలకు మూడు నాలుగు కిలోలు అదనంగా తూకం వేసి రైతులను నిండా ముంచారని తన దగ్గర వీడియోలు కూడా ఉన్నాయని సురేష్ రెడ్డి అన్నారు. ఓవైపు రైతులను మరోవైపు ప్రభుత్వాన్ని నిండా ముంచి డబ్బులను ఎక్కడెక్కడ కొందరు రైస్ మిల్లర్లు పెట్టుబడులు పెట్టారో తనకు తెలుసు అని అన్నారు. ఎమ్మెల్యే కు వకల్తా పుచ్చుకొని కొందరు రైస్ మిల్లర్లు మాట్లాడటం సిగ్గుచేటని తెలిపారు.ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరగలేదని రైతుల దగ్గర అదనపు తూకం వేయలేదని రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు నిరూపించగలరా అంటూ సవాల్ విసిరారు. రైస్ మిల్ అసోసియేషన్ లోని ఓ ముఖ్య సభ్యుడి గ్రామానికి వెళ్దామని అక్కడి రైతుల మధ్యలే చర్చ పెడదామని సవాల్ విసిరారు. రాజకీయాల్లోకి తాను దొంగ దండాలు చేయడానికి రాలేదని తనతో ఎమ్మెల్యే లాగా రహస్య డీల్స్ చేద్దాం అంటే కుదరదు అని సురేష్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో జరిగిన ధాన్యం కుంభకోణంపై త్వరలోనే సిబిఐ, ఈడీ ని కలుస్తానని, ఆధారాలతో సహా కుంభకోణాన్ని బట్ట బయలు చేసి చర్యలు తీసుకునే వరకు పోరాడుతానని సురేష్ రెడ్డి అన్నారు. ధాన్యం కుంభకోణం విషయంలో కానీ రైతుల విషయంలో తన జోలికి వస్తే రోజుకు ఆధారంతో ప్రజల ముందుకు వస్తానంటూ హెచ్చరించారు.

### ఎమ్మెల్యే కు దమ్ముందా

ఎమ్మెల్యే విజయరమణారావుకు దమ్ముంటే పెద్దపల్లి లో జరిగిన అనేక అవకతవకలపై విజిలెన్స్ విచారణకు ఆదేశాలు ఇచ్చేలా ప్రభుత్వాన్ని కోరాలని సవాలు విసిరారు. త్వరలోనే మరో ఆధారంతో ప్రజల ముందుకు వస్తానని సురేష్ రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో సుల్తానాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు కందుల శ్రీనివాస్, ప్రధానకార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, బండారి లత,ఎర్రం సంతోష్ రెడ్డి,మల్క భాగ్యలక్ష్మి, వలస సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు...




# పోలీస్ ఉద్యోగవిరమణ అధికారికి ఘన సన్మానం

- ఉద్యోగవిరమణ పొందిన అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ దస్తగిర్
- సుదీర్ఘకాలం పోలీసు శాఖలో సేవలు అందించడం అభినందనీయం
- నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 31**

సూర్యాపేట జిల్లా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న షేక్ దస్తగిర్ గారు ఈరోజు ఉద్యోగవిరమణ పొందినారు. ఈ సందర్భంగా ఉద్యోగవిరణ పొందిన ఏఎస్ఐ ని వారి కుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పి కె.నరసింహ ఐపిఎస్ గారు ఘనంగా సన్మానించారు, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసు డిపార్ట్మెంట్ నందు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయం అని, అభినందనీయం అని వారి సేవలను అభినందించారు, ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషాలతో గడపాలని అని, ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాము అని తెలిపినారు. రిటైర్మెంట్ అనేది వయస్సు కే కానీ మనసుకు కాదు నచ్చిన పనిలో కృషి చేయాలని అన్నారు. అధికారులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు బంధువులు మాట్లాడుతూ విధులలో అంకితభావంతో, బాధ్యతతో పని చేసేవారనీ, కష్టపడే తత్వం కలవారని, అధికారులకు, క్రిందిస్తాయి సిబ్బందితో కలుపుకుని పోయేవారు అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఏ ఓ మంజు భార్గవి, డిఎస్పీ నరసింహ చారి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్ ఐ రామచందర్ గౌడ్, ఆర్ఐ ప్రవీణ్ కుమార్, జానయ్య, వెల్ఫేర్ ఎస్ఐ సాయిరాం, రిటైర్డ్ పోలీసు సంఘం కృష్ణా రెడ్డి, అబ్దుల్లా, పోలీస్ సంఘం సభ్యులు వెంకన్న, అంజన్ రెడ్డి, నరసింహారావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో తెలంగాణ రాష్ట్ర సేనకు కొత్త ఊపు..

- ఇన్‌చార్జిగా పంజిరాయ్ శ్రామన్ దేవ్ నియామకం.
- పార్టీ బలోపేతమే లక్ష్యంగా కీలక బాధ్యతలు అప్పగించిన అధిష్ఠానం.
- ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం.. కార్యకర్తలతో కలిసి పనిచేస్తానన్న శ్రామన్ దేవ్.

**ఉప్పల్, జులై 31. ( ప్రజాతీర్పు )**



తెలంగాణ రాష్ట్ర సేన ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా పంజిరాయ్ శ్రామన్ దేవ్‌ను పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో పలువురు పార్టీ సీనియర్ నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఈగ సంతోష్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం శ్రామన్ దేవ్‌కు కీలక బాధ్యతలు అప్పగించడం అభినందనీయమన్నారు. ఆయన నాయకత్వంలో ఉప్పల్ నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఒదేరా సంఘం రాష్ట్ర నాయకుడు ఉరుసు బాలకృష్ణ, టీఆర్ఎస్ ఉప్పల్ సీనియర్ నాయకులు కృష్ణా నాయక్, రంగు శేఖర్ గౌడ్, సంఘీ శ్రీనివాస్, కాయ శంకర్, కటారి సతీష్ తదితరులు మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.నూతన ఉప్పల్ ఇన్‌చార్జ్ పంజిరాయ్ శ్రామన్ దేవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవిని ప్రజాసేవకు లభించిన అవకాశంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.ఉప్పల్ నియోజకవర్గంలో పార్టీని గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని, వారి సహకారంతో పార్టీ ఆశయాలను ప్రతి ఇంటికీ చేర్చేందుకు అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పంజిరాయ్ శ్రామన్ దేవ్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.




# భూముల రీ-సర్వేను గడువులోగా పూర్తి చేయాలి

- పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే లైసెన్సులు రద్దు : అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 31**

జిల్లాలో చేపడుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, అన్ని మండలాల్లో సర్వే పనులను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు ఆదేశించారు. రీ-సర్వే పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే లైసెన్స్ సర్వేయర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వారి లైసెన్సులను కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని అన్ని మండలాల్లో రీ-సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా చేపట్టి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియలో నిబంధనలు, పారదర్శకతను తప్పనిసరిగా పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు నిర్వహించాలని తెలిపారు. ప్రతి సర్వేయర్‌కు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. భూ రికార్డుల ఖచ్చితత్వం కోసం క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన నిర్వహించాలని సూచించిన ఆయన, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు పరస్పర సమన్వయంతో పనిచేసి రీ-సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లాలో కొనసాగుతున్న రీ-సర్వే పనుల పురోగతి, మండలాల వారీగా చేపడుతున్న చర్యలు, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, అదనపు సర్వేయర్ సోమేష్, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# మంథనిలో ఎస్సీ బాలికల హాస్టల్.. ఎస్‌డబ్ల్యూ కార్యాలయాన్ని పునఃప్రారంభించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్

**మంథని, జూలై-31 (ప్రజాతీర్పు)**

మంథనిలోని ఎస్సీ బాలికల ఎస్ఎంహెచ్ హాస్టల్‌తో పాటు ఎస్‌డబ్ల్యూ కార్యాలయాన్ని తిరిగి మంథనిలోనే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ల సందీప్ మాట్లాడుతూ, ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే గతంలో మంథనిలో ఎస్సీ బాలికల హాస్టల్ ఏర్పాటు జరిగిందన్నారు. ప్రస్తుతం డీఎస్సీసీడీవో, ఎస్‌డబ్ల్యూ అధికారులు హాస్టల్‌ను మూసివేసే చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో పనిచేసిన వార్డెన్ కూడా హాస్టల్‌ను మూసివేయాలని ప్రయత్నించినప్పటికీ, ఎస్ఎఫ్ఐ పోరాటంతో దానిని కొనసాగించగలిగామని తెలిపారు. గత ఏడాది నుంచి ప్రత్యేక వార్డెన్‌ను నియమించాలని పలుమార్లు కలెక్టర్, మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో ఇండివిద్యువల్ వార్డెన్‌ను నియమించారని, అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క విద్యార్థినినీ హాస్టల్‌లో చేర్చుకోకుండా “విద్యార్థులు రావడం లేదు” అనే కారణంతో హాస్టల్‌ను మూసివేసే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన వార్డెన్ కూడా అదే కారణాలను చూపుతూ హాస్టల్ నిర్వహణకు ఆసక్తి చూపలేదన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో అడ్మిషన్లు జరుగుతున్న సమయంలో హాస్టల్‌ను ప్రారంభించకుండా పెద్దపల్లికి తరలించడం వెనుక సంబంధిత అధికారుల వైఖరి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఒక్క అడ్మిషన్ కూడా తీసుకోకుండా పిల్లలు రావడం లేదనే నెపంతో మంథనిలో ఉన్న హాస్టల్‌ను పెద్దపల్లికి తరలించడం జరిగిందని ఆరోపించారు. ఇది పేద విద్యార్థినులను చదువుకు దూరం చేసే చర్య అని పేర్కొన్నారు. గతంలో కూడా మంథనిలో ఉన్న ఎస్‌డబ్ల్యూ కార్యాలయాన్ని పెద్దపల్లికి తరలించారని, ఇప్పుడు హాస్టల్‌ను కూడా తరలించడం వల్ల మంథని ప్రాంత ప్రజలకు కార్యాలయ సేవలతో పాటు విద్యార్థినులకు హాస్టల్ సౌకర్యం కూడా లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకుని, పెద్దపల్లికి తరలించిన ఎస్సీ బాలికల హాస్టల్‌తో పాటు ఎస్‌డబ్ల్యూ కార్యాలయాన్ని మంథనిలోనే పునఃప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# ప్రస్తుత వర్షాలు ఆయిల్‌పామ్ సాగుకు అనుకూలం

- వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలి
- జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్

**(దుర్గం నగేష్ , ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 31**



జిల్లాలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు, అనుకూల వాతావరణ పరిస్థితులు ఆయిల్‌పామ్ మొక్కల నాటడానికి అత్యంత అనుకూలంగా ఉన్నాయని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ప్రస్తుతం భూమిలో తగినంత తేమ ఉండటంతో కొత్తగా నాటిన ఆయిల్‌పామ్ మొక్కలు వేగంగా స్థిరపడే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే భవిష్యత్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, భవిష్యత్‌లో ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుంటే ఆయిల్‌పామ్ సాగు రైతులకు లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటగా నిలుస్తుందని తెలిపారు. వరితో పోలిస్తే నీటి వినియోగం సమర్థవంతంగా ఉండటంతో పాటు డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ వంటి పద్ధతుల ద్వారా నీటిని పొదుపుగా వినియోగించుకోవచ్చని వివరించారు. ఆయిల్‌పామ్ తోటలు నాలుగో సంవత్సరం నుంచి పూర్తిస్థాయిలో దిగుబడినిస్తూ గెలల కోత ప్రారంభమవుతుందని, అనంతరం ప్రతి నెలా రైతులకు క్రమం తప్పకుండా ఆదాయం లభించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఇతర పంటల మాదిరిగా ఒకేసారి కాకుండా నిరంతర ఆదాయం అందించే ప్రత్యేకత ఆయిల్‌పామ్‌కు ఉందన్నారు. అలాగే తోట పూర్తిగా అభివృద్ధి చెందే వరకు తొలి మూడు సంవత్సరాల్లో కూరగాయలు, పప్పుధాన్యాలు తదితర అంతర పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. కొత్తగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టే అర్హులైన రైతులకు ఉద్యానవన శాఖ ద్వారా ఎకరాకు రూ. 50 వేల వరకు సబ్సిడీ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సబ్సిడీలో ఆయిల్‌పామ్ మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్, అంతర పంటలు, తోట నిర్వహణకు సంబంధించిన ప్రోత్సాహకాలు ఉంటాయని వివరించారు. నీటి లభ్యత పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టడం ద్వారా నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుకు సంబంధించిన సాంకేతిక సమాచారం, మొక్కల లభ్యత, సబ్సిడీలు, డ్రిప్ ఇరిగేషన్, అంతర పంటల వివరాల కోసం సమీప ఉద్యాన శాఖ కార్యాలయాలను సంప్రదించాలని రైతులకు సూచించారు.

# నిబద్ధత, నిరాడంబరత పెద్ది కే సొంతం

- అంకితభావంతో పనిచేసిన వ్యక్తిని కోల్పోవడం బాధాకరం
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

**హుస్నాబాద్ జూలై 31 రవీందర్ ప్రజాతీర్పు**



నిరాడంబరత, నిబద్ధత కలిగిన వ్యక్తి, బీఆర్ఎస్ కు అంకితభావంతో పనిచేసి మరణించడం బాధాకరమైన విషయమని, పెద్ది మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యుడు వొడితల సతీష్ కుమార్ అన్నారు. వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ప్రకటన విడుదల చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన ధీశాలి నాయకుడని,ఉద్యమ స్ఫూర్తిని గ్రామీణ స్థాయి వరకు తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు.ప్రజల కోసం, తెలంగాణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని,అనారోగ్యంతో మరణించడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ, తనతో ఉన్న సుదీర్ఘ రాజకీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన పాత్రను ఎన్నటికీ మరువలేమని అన్నారు.ప్రజా జీవితంలో నిబద్ధత, నిరాడంబరత, ఉద్యమ పట్ల అంకితభావంతో పనిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు, అనుచరులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## వర్షపు నీటి నిల్వల తొలగింపునకు మాన్సూన్ ఎమర్జెన్సీ హైడ్రా టీం చర్యలు

**(వినోద్, ప్రజా తీర్పు, నాగారం, మేడ్చల్ జిల్లా) జులై 31**

మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపల్ కార్పొరేషన్ ఎంఎంసీ పరిధిలోని డివిజన్––5లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రహదారులపై భారీగా నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా నాగారం దమ్మైగూడ ప్రధాన రహదారిపై పెద్ద గుంటల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మాన్సూన్ ఎమర్జెన్సీ హైడ్రా టీం రంగంలోకి దిగి, తాత్కాలికంగా చిన్న కాలువలు తవ్వి నిలిచిన వర్షపు నీటిని సమీప డ్రైనేజీ మ్యాన్‌హోళ్లకు మళ్లించి రహదారిపై నీటి నిల్వలను తొలగించింది. దీంతో వాహనదారులకు, స్థానిక ప్రజలకు కొంత ఉపశమనం లభించింది. అదేవిధంగా భవాని నగర్ రోడ్ నంబర్ 7, స్ట్రీట్ నంబర్ 2లోని నివాస ప్రాంతాల్లో కూడా రోడ్లు గుంతలుగా మారి వర్షపు నీరు నిలిచిపోవడంతో అపార్ట్‌మెంట్ నివాసితులు, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ప్రాంతంలో కూడా హైడ్రా టీం ప్రత్యేక చర్యలు చేపట్టి నిల్వ నీటిని డ్రైనేజీ మ్యాన్‌హోళ్లకు మళ్లించి రహదారులను శుభ్రపరిచింది. వర్షాకాలంలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు నాగారం డివిజన్‌లో ప్రత్యేకంగా మాన్సూన్ ఎమర్జెన్సీ హైడ్రా టీం ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. భారీ వర్షాల సమయంలో ఎక్కడైనా నీరు నిలిచినా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించేలా ఈ బృందం పనిచేస్తుందని పేర్కొన్నారు. స్థానికులు మాత్రం వర్షపు నీటిని తాత్కాలికంగా తొలగించడం మాత్రమే కాకుండా, రోడ్లపై ఏర్పడిన గుంతలను శాశ్వతంగా పూడ్చి, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు. దీంతో భవిష్యత్తులో వర్షాలు కురిసినప్పుడు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయని వారు అభిప్రాయపడుతున్నారు.



# మూడోరోజూ లాభాల్లో సూచీలు

### 78 వేల పాయింట్లపైకి సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాలతో జోరుమీదున్నాయి. బ్లూచిప్ సంస్థల షేర్లు భారీగా నష్టపోయినప్పటికీ విదేశీ మదుపర్లు భారీగా నిధులు కుమ్మరించడంతో సూచీలు మూడు వారాల గరిష్ఠ స్థాయిని తాకాయి. వారాంతపు ట్రేడింగ్‌లో ఒక దశలో 300 పాయింట్లకు పైగా ఎగబాకిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 166.49 పాయింట్లు అందుకొని తిరిగి 78 వేల పాయింట్ల పైకి చేరుకున్నది. చివరకు 78,094.64 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 66.45 పాయింట్లు అందుకొని 24,383.60 వద్ద స్థిరపడింది. సూచీల్లో పాజిటివ్ ట్రెండ్ కొనసాగుతున్నదని, పెరిగిన రాబడులు, వడ్డీరేట్ల పెంపుపై ఉన్న ఆందోళన నేపథ్యంలో మదుపర్లలో జాగ్రత్తకొనసాగినప్పటికీ, సానుకూల వృద్ధి కొనసాగిందని..ఈ పునరుద్ధరణ స్థిరత్వం ప్రధానంగా, ప్రస్తుత అంచనాలను మించి రాణిస్తున్న ప్రస్తుత ఆదాయాల సీజన్‌పై ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడం కలిసొచ్చిందని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. ఇటీవల కాలంలో భారీగా లాభపడిన ఐటీ రంగ షేర్లలో ప్రాఫిట్ బుకింగ్ జరిగిందన్నారు. బజాజ్ ఫైనాన్స్ షేరు 8.11 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు బజాజ్‌ఫిన్‌సర్వ్ కూడా 6.30 శాతం బలపడింది. అలాగే మహీంద్రా 3.58 శాతం, అదానీపోర్ట్స్ 2.12 శాతం, టాటాస్టీల్, రిలయన్స్‌లు ఒక్క శాతానికి పైగా పెరిగాయి. వీటితోపాటు భారతీ ఎయిర్‌టెల్, బీఈఎల్, ఎన్‌టీపీసీ, టైటాన్, అల్ట్రాటెక్ సిమెంట్, మారుతి, కొటక్ బ్యాంక్, ట్రెంట్, ఎస్బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, ఎల్‌అండ్‌టీ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, టీసీఎస్, ఎటర్నల్, ఇన్ఫోసిస్, ఐటీసీ, ఇండిగో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టెక్‌మహీంద్రా షేర్లు ఒక్క శాతానికి పైగా కోల్పోయాయి. సన్‌ఫార్మా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, పవర్‌గ్రిడ్, హెచ్‌యూఎల్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు పతనం చెందాయి. రంగాల్లో ఆటో సూచీ 1.99 శాతం లాభపడగా, క్యాపిటల్ గూడ్స్ 1.78 శాతం, పవర్ 1.26 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 1.01 శాతం, టెలికాం, యుటిలిటీస్, సర్వీసెస్ సూచీలకు మదుపర్ల నుంచి మద్దతు లభించింది. కానీ ఐటీ సూచీ 1.39 శాతం కోల్పోగా..ఫోకస్డ్ ఐటీ 1.21 శాతం, ఎఫ్ఎంసీజీ, ఆతిథ్య, ప్రైవేట్ బ్యాంకింగ్ సూచీలు నష్టపోయాయి. ఈవారంలో బీఎస్ఈ సెన్సెక్స్ 2,034.87 పాయింట్లు లేదా 2.67 శాతం, నిఫ్టీ 616.15 పాయింట్లు లేదా 2.59 శాతం ఎగబాకాయి.




## జీసీసీల హబ్‌గా హైదరాబాద్

గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు(జీసీసీ) అడ్డాగా హైదరాబాద్ మారిపోయిందని హైసియా అధ్యక్షుడు బిపిన్ పెంద్యాల అన్నారు. హైదరాబాద్‌లో హైసియా, 3ఏఐ సంయుక్తంగా జీసీసీఎక్స్ హైదరాబాద్ 2026 సదస్సును ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రపంచస్థాయి మౌలిక వసతులు, అనకూల పాలసీలు, ప్రతిభ కలిగిన ఉద్యోగులు లభిస్తుండటం, ఇన్నోవేషన్ రంగం కొత్త పుంతలు తొక్కుతుండటంతో జీసీసీలను ఏర్పాటు చేయడానికి హైదరాబాద్‌ను తొలి ప్రాధాన్యతనిస్తున్నట్టు చెప్పారు. ఈ సదస్సుకు 1,200 మంది డెలిగేట్స్, 70 మంది స్పీకర్లు హాజరయ్యారు.

# గీతంలో ఘనంగా అచీవర్స్ డే వేడుకలు

- విజేతలకు నియామక పత్రాల అందజేత

**పటాన్ చేరు, జూలై 31 ( ప్రజాతీర్పు ప్రతినిధి)**



హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, ప్రాంగణ నియామకాలు, ఉన్నత విద్యలో విద్యార్థులు సాధించిన అద్భుతమైన విజయాలను గుర్తిస్తూ, శుక్రవారం అచీవర్స్ డే 2026ను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంది. వృత్తి మార్గదర్శక కేంద్రం (కెరీర్ గైడెన్స్ సెంటర్ -- సీజీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం, విద్యా నైపుణ్యం, పరిశ్రమకు సన్నద్ధత, విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధి పట్ల విశ్వవిద్యాలయానికి ఉన్న బలమైన నిబద్ధతను ప్రతిబింబించింది ఈ సందర్భంగా, 2026లో గ్రాడ్యుయేట్ అయ్యే బ్యాచ్ కు సంబంధించిన ప్రాంగణ నియామక ఫలితాలను గీతం ప్రకటించింది. జూలై 2026 నాటికి, ప్రాంగణ నియామకాలను ఎంచుకున్న 1,347 మంది విద్యార్థులలో 771 మంది (60 శాతం) ప్లేస్ మెంట్లు సాధించారు. విశ్వవిద్యాలయంలోని ఏడు స్కూళ్లలో 324 ప్రముఖ నియామక సంస్థల ద్వారా వెయ్యికి పైగా ఉద్యోగ ఆఫర్లు అందించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ) 97.5 శాతం ఓవరాల్ ప్లేస్ మెంట్ రేటుతో అగ్రగామిగా నిలిచింది. ఇది అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో వంద శాతం, పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో 95.8 శాతం ప్లేస్ మెంట్లను సాధించింది. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (జీఎస్ఏ) కూడా వంద శాతం ప్లేస్ మెంట్లను నమోదు చేసింది. స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థులు 6.94 లక్షల వార్షిక ప్యాకేజీతో అత్యధిక సగటును సాధించగా, గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ 544 ఉద్యోగ ఆఫర్లతో, 443 మంది విద్యార్థుల ప్రాంగణ నియామకాలతో అగ్రస్థానంలో నిలిచింది. ఈ సీజన్ లో అత్యధికంగా 16 లక్షల రూపాయల వార్షిక జీతం ప్యాకేజీని గీతం విద్యార్థులు సాధించారు ఈ కార్యక్రమానికి పీడబ్ల్యూసీ ఏసీ డైరెక్టర్ అండ్ చీఫ్ ఆపరేషన్స్ లీడర్ (టాక్స్) జీ.టీ. కృష్ణ చైతన్య, టీసీఎస్ ప్రాంతీయ అధిపతి (అకడమిక్ అలయన్సెస్) రిచర్డ్ కింగ్ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, నిరంతర అభ్యాసం, ఆవిష్కరణ, వృత్తిపరమైన నైపుణ్యాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులను వారు ప్రోత్సహించారు. విజేతలకు కెరీర్ ఫుల్ ఫిల్ మెంట్ సర్టిఫికెట్లను అందజేశారు తొలుత, స్వాగతోపన్యాసంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు మాట్లాడుతూ, “గీతం విద్యా ప్రమాణాలు, కెరీర్–సిద్ధత కార్యక్రమాలపై పరిశ్రమకు ఉన్న నిరంతర విశ్వాసాన్ని ఈ ఏడాది ప్లేస్ మెంట్ సీజన్ ప్రతిబింబిస్తోంది. వెయ్యికి పైగా ఉద్యోగ ఆఫర్లు, 16 లక్షల రూపాయల వార్షిక ప్యాకేజీతో, మా విద్యార్థులు పోటీతో కూడిన ప్రపంచ ఉద్యోగ మార్కెట్ లో రాణించగల తమ సామర్థ్యాన్ని మరోసారి ప్రదర్శించారు. పరిశ్రమ భాగ స్వామ్యాలను బలోపేతం చేయడానికి, మా విద్యార్థులకు మరిన్ని కెరీర్ అవకాశాలను కల్పించడానికి మేము కట్టుబడి ఉన్నాం” అని అన్నారు. విజేతలైన జి.సృజన్ (సీఎస్ఈ), డి.వీణాశ్రీ (సీఎస్ఈ–ఏఐఎంఎల్), ఇ.జె.సంఘమిత్ర (ఈఈసీఈ), నిహారిక నోముల (ఎంబీఏ), పమిశెట్టి ప్రేమ్ కుమార్ (ఎమ్మెస్సీ డేటా సైన్స్) తమ ప్లేస్ మెంట్ అనుభవాలను, విజయ గాథలను పంచుకున్నారు. తల్లిదండ్రుల తరపున జి.సృజన్ తండ్రి ఎన్.వి. శ్రీనివాస్ స్వరూప్, విశ్వవిద్యాలయ విద్యా వ్యవస్థను, కెరీర్ మార్గదర్శకత్వాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, అధ్యాపక సభ్యులు, విభాగాధిపతులు, విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు తదితరులు హాజరయ్యారు. వీరిలో డాక్టర్ రమేష్ వడ్డి, ప్రొఫెసర్ జి.శివకుమార్, డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, డాక్టర్ మోతహర్ రెజా, డాక్టర్ బందన్ కుమార్ మిశ్రా, డాక్టర్ శామ్యూల్ థరు, కెరీర్ గైడెన్స్ సెంటర్ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఎడ్విన్ ఆంథోనీ, డైరెక్టర్ డాక్టర్ కె.మమత కూడా ఉన్నారు.




## స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో “సేఫ్ స్పోర్ట్స్ “తెలంగాణపై అవగాహన కార్యక్రమం

**(వినోద్, ప్రజా తీర్పు, హైదరాబాద్) జూలై 31**

తెలంగాణ క్రీడా విధానం--2025లో భాగంగా క్రీడాకారులకు సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణం కల్పించేందుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ (ఎస్ఏటీజీ) ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని క్రీడా వ్యవస్థలో సమగ్ర సేఫ్‌గార్డింగ్ పాలసీ అమలుకు శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా బాలికలు, మహిళా క్రీడాకారులు భద్రతతో కూడిన వాతావరణంలో తమ ప్రతిభను పూర్తిస్థాయిలో ప్రదర్శించేందుకు అవసరమైన అవగాహన కల్పించే ఉద్దేశంతో “సేఫ్ స్పోర్ట్స్ తెలంగాణ” కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా యువ క్రీడాకారులకు సురక్షితమైన క్రీడా వాతావరణం ప్రాముఖ్యత, మహిళా క్రీడాకారులు ఎదుర్కొనే సవాళ్లు, వ్యక్తిగత భద్రత, వేధింపులు లేదా దుర్వినియోగం ఎదురైనప్పుడు ధైర్యంగా స్పందించే విధానాలపై అవగాహన కల్పిస్తున్నారు. అలాగే క్రీడల్లో గౌరవం, పరస్పర మర్యాద, భద్రత వంటి విలువలను పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యునెస్కోకు చెందిన శ్రద్ధా చిక్కేరూర్, యుగాంతర్ సంస్థకు చెందిన తేజస్విని మాదభూషి విద్యార్థులతో ప్రత్యేకంగా మమేకమై సేఫ్‌గార్డింగ్ ఇన్ స్పోర్ట్స్, వ్యక్తిగత భద్రత, ఏ విధమైన వేధింపులు లేదా దుర్వినియోగం జరిగినా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా క్రీడాకారుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, సమ్మిళితమైన, ప్రోత్సాహకరమైన క్రీడా వాతావరణాన్ని నిర్మించేందుకు అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను అందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనిత, హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ మమత, పి ఆర్ ఓ. సురేష్ కాలేరు తో పాటు పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి క్రీడాకారుడు భద్రతతో శిక్షణ పొందుతూ, ఆత్మవిశ్వాసంతో పోటీల్లో రాణించేలా సురక్షిత, సమ్మిళిత, క్రీడాకారుల కేంద్రిత వాతావరణాన్ని కల్పించేందుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం శనివారం, సోమవారం గచ్చిబౌలి స్టేడియంలో కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి చెందిన కోచ్‌లు, క్రీడా పరిపాలనాధికారులకు క్రీడల్లో సేఫ్‌గార్డింగ్ అంశంపై ప్రత్యేక అవగాహన కల్పించనున్నారు.

## ఆగస్టు 2న “నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్ - సంకల్ప్ అభియాన్”

- మై భారత్ తెలంగాణ
- దేశవ్యాప్తంగా 10,000కు పైగా కేంద్రాల్లో యువతతో ప్రధానమంత్రి వర్చువల్ సంభాషణలి

**(వినోద్, ప్రజా తీర్పు,హైదరాబాద్) జూలై 31 :-**




భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు ఒ క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్ తెలంగాణ, 2047 నాటికి మాదకద్రవ్య రహిత భారతదేశం లక్ష్యంగా 2026 ఆగస్టు 2న రాష్ట్రవ్యాప్తంగా “నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్ -- సంకల్ప్ అభియాన్” కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోని శ్రీనిధి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, రంగారెడ్డి జిల్లాలోని సిఎంఆర్ టెక్నికల్ క్యాంపస్, సిద్ధిపేటలోని కావేరి విశ్వవిద్యాలయం, వరంగల్‌లోని వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలలో ప్రధాన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. అదనంగా మరో ఐదు జిల్లాల్లో జిల్లా స్థాయి కార్యక్రమాలు నిర్వహించి, యువత, విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సేవకులు, సామాజిక సంస్థలు కలిసి “నషా ముక్త యువ ప్రతిజ్ఞ” చేయనున్నారు. ఈ కార్యక్రమం కేంద్ర యువజన వ్యవహారాలు ఒ క్రీడల మంత్రిత్వ శాఖ చేపట్టిన దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు దేశవ్యాప్తంగా యువతతో వర్చువల్‌గా సంభాషించి, 10,000కు పైగా కేంద్రాల్లో ఒక కోటి మందికి పైగా యువతతో “నషా ముక్త యువ ప్రతిజ్ఞ” చేయించనున్నారు. తెలంగాణలో నిర్వహించే కార్యక్రమాల్లో సామూహిక ప్రతిజ్ఞ, అవగాహన ర్యాలీలు, యువజన సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతలో అవగాహన కల్పించడంతో పాటు, వారిని మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములను చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పరిపాలన, విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, ఎన్ ఎస్ ఎస్ , ఎన్ సి సి , యువజన సంఘాలు, ప్రభుత్వ శాఖలు, ఆధ్యాత్మిక సంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థలతో మై భారత్ తెలంగాణ విస్తృత స్థాయిలో సమన్వయం చేపట్టింది. ఈ సందర్భంగా చి. అన్వేష్, స్టేట్ డైరెక్టర్, మై భారత్ తెలంగాణ మాట్లాడుతూ, “‘నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్’ కేవలం ఒక అవగాహన కార్యక్రమం మాత్రమే కాదు, మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణానికి యువతను భాగస్వామ్యం చేసే జాతీయ ఉద్యమం. ఆగస్టు 2న నిర్వహించే ఈ కార్యక్రమంలో తెలంగాణలోని ప్రతి యువకుడు, విద్యాసంస్థ, ప్రభుత్వ శాఖ, సామాజిక సంస్థ చురుకుగా పాల్గొని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే ప్రతిజ్ఞ చేయాలని కోరుతున్నాం. సమిష్టి కృషి, యువశక్తి భాగస్వామ్యంతో వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనకు మనమందరం కలిసి ముందుకు సాగుదాం.” అని పేర్కొన్నారు.


# మేడ్చల్-మల్కాజిగిరిలో ఎస్ఐఆర్, మ్యాపింగ్ ప్రక్రియపై ఈసీఐ కార్యదర్శి నవీన్ కుమార్ సమీక్ష

**(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ జిల్లా ప్రతినిధి) జులై 31**



శక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారత ఎన్నికల సంఘం (ఈ సి ఐ ) సూచనల మేరకు మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఫారమ్‌ల డిజిటైజేషన్, మ్యాపింగ్ ప్రక్రియల పురోగతి పై ఈ ఆర్ ఓ లు మరియు ఏ ఈ ఆర్ ఓలతో భారత ప్రభుత్వ ఎన్నికల కమీషన్ (ఈసీఐ) సెక్రటరీ నవీన్ కుమార్ సమీక్ష నిర్వహించారు. దేశవ్యాప్తంగా మరియు రాష్ట్రంలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ’ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ - సర్ ) పురోగతిని సమీక్షించడం ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగానికి ఈసీఐ పలు కీలక ఆదేశాలు జారీ చేసింది . ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ జిల్లా బృందం సబ్–డిస్ట్రిక్ట్ బృందంతో పాటు బాగా పని చేస్తున్నప్పటికి ఇతర జిల్లాలతో పోలిస్తే కొంత వెనుకబడి ఉన్న కొన్ని ప్రాంతాలు ఉన్నాయని, దానికి గల కారణాలు డిఈఓ, ఎఈఓలు వివరించారన్నారు. ఉన్నరెండురోజుల గడువును మీరు సద్వినియోగం చేసుకొని బి ఎల్ ఓ (బూత్ లెవల్ ఆఫీసర్లు) లతో కలిసి పని చేసి తద్వారా నిర్ణీత సమయం కంటే ముందే నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. పెండింగ్ ఫారాల సమస్య జిల్లాలో ఎక్కువగా ఫారమ్‌లు/ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని ఈ ఆర్ ఓ (ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు) లందరూ వారి బి ఎల్ ఓ సూపర్‌వైజర్లు బి ఎల్ ఓ లతో మాట్లాడాలన్నారు. ఫిర్యాదులు చేసిన ఓటర్లతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కమిషన్ ఈ సమస్య పట్ల చాలా కచ్చితంగా ఉందని, వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో మ్యాపింగ్ కానివి చాలా ఉన్నాయని, అందులో షిఫ్ట్ అయిన వారు ఎక్కువగా ఉన్నారని, వారితో మాట్లాడి తుది నిర్ణయం తీసుకునేలా చూడాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లకు ప్రతిస్పందనలు వస్తున్నాయా? మీరు కాల్ చేసేవారి సమస్యలను పరిష్కరించగలుగుతున్నారా? అని కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎక్కువ సంఖ్య లో నోటీసులు జారీ చేయవలసి ఉన్నాయని గమనించడం జరిగిందని, ప్రతి నోటీసును ఓటర్లకు అందించాలి, ప్రతిస్పందనలను సేకరించాలి, ఆ ప్రతిస్పందనలను పట్టికలతో పాటు ఈ ఆర్ ఓ లు పరిశీలించాల్సి ఉంటుందని అన్నారు. ఈ ఆర్ ఓ లకు ఇది చాలా పెద్ద టాస్క్ అవుతుందన్నారు. సర్ ప్రక్రియ గడువు ఇంకా రెండు రోజుల సమయమే ఉన్నందున ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు ఖచ్చితంగా ప్రభుత్వ భవనాలలోనే కొనసాగించాలని, ప్రైవేటు భవనాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ప్రభుత్వ భవనాలకు, కమ్యూనిటీ హాళ్లకు మార్చాలని సెక్రటరీ ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి 1,200 మంది ఓటర్లను ప్రామాణికంగా తీసుకుని హేతుబద్ధీకరణ (రేషియోనాలిజషన్ ) చేపట్టాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల మార్పులు లేదా ఇతర సవరణలు చేసే ముందు అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి మను చౌదరి మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా 5 అసెంబ్లీ నియోజకవర్గాలు (మల్కాజ్‌గిరి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్, మేడ్చల్) కలిగిన అర్బన్ జిల్లా అని, 2011 జనాభా లెక్కల ప్రకారం జనాభా 24.60 లక్షలు కాగా, 2025 నాటికి 48 లక్షలకు చేరుకుంటుందని వివరించారు. ఎన్యుమరేషన్ ఒ డిజిటైజేషన్ పురోగతి, ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, ఇప్పటివరకు డిజిటైజ్ అయిన వివరాలను తెలియజేసారు. సేకరించలేని (ఉంకలెక్టబుల్ ) ఫారమ్‌లతో కలిపి మొత్తం ఎనభై ఐదుశాతం పని పూర్తయిందని, రాబోయే 1–2 రోజుల్లో మిగిలిన 15–16 పెర్సెంటేజ్ డిజిటైజేషన్ పూర్తి చేస్తామన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్ ) మరియు మ్యాపింగ్ ప్రక్రియ ను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డిఈఓ సెక్రటరీకి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, నియోజక వర్గం వారీగా ఈ ఆర్ ఓ వెంకట్ రెడ్డి, సంచిత్ గంగ్వార్, పింకెష్ కుమార్,రాధిక గుప్తా, మయాంక్ సింగ్, ఆర్డిఓ మాలతి, ఎఈఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈసీఐ సెక్రటరీ నవీన్ కుమార్ మేడ్చల్ నియోజకవర్గం తిమ్మాయిపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దూల్లపల్లిలలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించి సర్ ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించి, బిఎల్ఓలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# బాక్సింగ్ ఫైనల్లో ప్రీతి.. జుడో క్వార్టర్స్‌లో ముగ్గురు..!



కామన్వెల్త్ క్రీడల్లో భారత బాక్సర్ల జోరు కొనసాగుతోంది. ఇప్పటికే పదిమంది సెమీఫైనల్ దూసుకెళ్లగా.. వీరిలో ప్రీతి పవార్ (ౡతీవవ్‌ఱ ౢఖుఖుతీ) ఫైనల్లో అడుగుపెట్టింది. శుక్రవారం జరిగిన మహిళల 54 కిలోల విభాగం సెమీస్‌లో పంచ్‌లతో చెలరేగిన ప్రీతి జాంబికాకు చెందిన జ్యాప్వే(ఝుజూవ)ను చిత్తుగా ఓడించింది. ఇక జుడోలో ముగ్గురు ముందంజ వేశారు. మహిళల జుడో పోటీల్లో శ్రద్ధా కదుబాల్ చౌపాడే, పురుషుల విభాగంలో హర్ష్ సింగ్, రోహిత్ బషీర్‌లు క్వార్టర్ ఫైనల్ చేరారు. గ్లాస్గో ఆతిథ్యమిస్తున్న కామన్వెల్త్ క్రీడల్లో భారత బాక్సర్ ప్రీతి పవార్ ఫైనల్ చేరింది. శుక్రవారం ఏకపక్షంగా జరిగిన సెమీస్‌లో జ్యాపే(జాంబియా)పై పంచ్‌ల వర్షం కురిపించిందీ యువకెరటం. తొలి రౌండ్ నుంచే ప్రీతి ధాటికి ప్రత్యర్థి బెంబేలెత్తిపోయింది. రెండో రౌండ్‌లోనూ అదే దూకుడు కొనసాగించిన భారత అమ్మాయి 5-0తో గెలుపొంది దర్జాగా ఫైనల్లో అడుగుపెట్టింది. దాంతో, ఆమెకు కనీసం రజతం ఖాయమైంది.





## ఫైనల్లో అస్మిత ఉడుంపట్టు.. జుడోలో భారత్‌కు మొట్టమొదటి స్వర్ణం..!

కామన్వెల్త్ క్రీడల్లో భారత క్రీడాకారిణులు పోటాపోటీగా పతకాలు కొల్లగొడుతున్నారు. మొన్న పారా షాట్‌పుట్‌లో షర్మిలా ధన్కర్(ౡష్ఖుతీఎఱశ్రీఖ ఐష్ఖుఅస్ఖుతీ) మొట్టమొదటి స్వర్ణంతో చరిత్ర సృష్టించగా.. జుడోలో అస్మితా దే (ూంఎఝ్ఖు ఐవఎ) పసిడి వెలుగులు విరజిమ్మింది. మహిళల 48 కిలోల విభాగంలో చెలరేగిన అస్మిత కెనడా జుడోకా హెడీ క్యాచ్(ఎవఱఎఱ ూఖుఎష్ట్ర)నుచిత్తు చేసి దేశానికి నాలుగో స్వర్ణం అందించింది. అంతేకాదు కామన్వెల్త్‌లో జుడోలో గోల్డ్ మెడల్ సాధించిన తొలి భారతీయురాలిగా రికార్డు నెలకొల్పిందీ 23 ఏళ్ల ఛాంపియన్. గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల్లో భారత అథ్లెట్లు జోరు కొనసాగుతున్నారు. జుడోలో అద్భుతంగా రాణించిన అస్మితా దే ఈ విభాగంలో దేశానికి మొట్టమొదటి పసిడి పతకాన్ని అందించింది. శుక్రవారం మహిళల 48 కిలోల ఫైనల్లో ఉడుంపట్టు పట్టిన అస్మిత కెనడా జుడోకా హెడీ క్యాచ్‌ను 2-1తో మట్టికరిపించింది. దాంతో.. జుడోలో మరే భారతీయురాలికి సాధ్యమవ్వని ఘనతను సొంతం చేసుకుంది అస్మిత. చరిత్రాత్మక పతకం సాధించిన అనంతరం సంబురాల్లో మునిగిపోయింది భారత జుడోకా. 'ఈ రోజు 48 కిలోల విభాగంలో నేను అత్యుత్తమం అనుకున్నా. ఎలాగైనా ఈసారి దేశం కోసం, నా కోసం, నా కోచ్, తల్లిదండ్రుల కోసం స్వర్ణం గెలవాలనుకున్నా. నేను ఉత్తరప్రదేశ్ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నా. నాకు యూపీ పోలీస్‌లో ఉద్యోగం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ధన్యవాదాలు. అప్పటి నుంచి నాకు జుడోలో రాణించేందుకు అవసరమైన మద్దతు లభించింది. అందరి ప్రోత్సాహంతోనే నేను ఇక్కడి వరకూ వచ్చాను. గోల్డ్ మెడల్ గెలిచా. ఈ పతకాన్ని మా నాన్నకు అంకితమిస్తున్నా' అని అస్మిత భావోద్వేగంతో చెప్పింది.



## భారత్‌కు తొలిసారి విచ్చేస్తున్న బ్రెజిల్.. కోల్‌కతాలో ఫ్రెండ్లీ మ్యాచ్..!

సాకర్ అభిమానులకు గుడ్‌న్యూస్. ఊహించినట్టుగానే బ్రెజిల్ ఫుట్‌బాల్ జట్టు(దీఖుఓఅశ్రీ ఖీశశ్‌ఖుశ్రీశ్రీ ఎఖుఎ) భారత పర్యటన ఖరారైంది. ఆ దేశ సీనియర్ టీమ్ మొట్టమొదటిసారి ఇండియాకు రానుంది. ఫుట్‌బాల్‌ను అమితంగా ఇష్టపడే కోల్‌కతావాసులను అలరించేందుకు సాల్ట్ లేక్ స్టేడియంలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడనుంది బ్రెజిల్ జట్టు. అక్టోబర్‌లో బ్లూ టైగర్స్‌తో ఈ మ్యాచ్ విషయాన్ని శుక్రవారం బ్రెజిలియన్ ఫుట్‌బాల్ సమాఖ్య (జదీఖీ) అధికారికంగా వెల్లడించింది. ఫిఫా వరల్డ్‌కప్ జోష్ ముగిసినా.. భారత్‌లో మళ్లీ ఫుట్‌బాల్ సందడి మొదలవ్వనుంది. మేటి జట్లలో ఒకటైన బ్రెజిల్ అక్టోబర్‌లో ఇండియాకు వస్తోంది. భారత జట్టుతో మ్యాచ్ కోసం ఆ దేశ సీనియర్ జట్టు రావడం ఖరారైందని బ్రెజిలియన్ ఫుట్‌బాల్ సమాఖ్య(జదీఖీ) వెల్లడించింది. ఫుట్‌బాల్ అంటే పడిచచ్చే జనమున్న కోల్‌కతాలో అక్టోబర్ 3వ తేదీన బ్లూ టైగర్స్‌ను బ్రెజిల్ ఢీకొట్టనుంది. 'ది గోట్ ఇండియా టూర్' పర్యటనలో లియోనల్ మెస్సీ (ౢఱశీఅవశ్రీ వీవంంఱ) బృందం అభిమానులతో మమేకమైన సాల్ట్ లేక్ మైదానంలో ఈ మ్యాచ్ జరుగనుంది.

## యాషెస్ కోసం స్టోక్స్ యూటర్న్.. ఈసీబీ రియాక్షన్ ఇదే..!



టెస్టు కోచ్‌గా స్టీఫెన్ ఫ్లెమింగ్ (శ్ వజూష్ట్రవఅ ఖీశ్రీవ ఎఱఅఖ్త్ర) నియామయకంతో ఇంగ్లండ్ మళ్లీ విజయాల బాట పట్టాలనుకుంటోంది. ఈక్రమంలోనే వచ్చే ఏడాది స్వదేశంలో జరుగబోయే యాషెస్ సిరీస్(ూంష్ట్రవం ూవతీఱవం)పై ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు దృష్టి సారిస్తోంది. గత సీజన్‌లో ఎదురైన పరాభవానికి ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటున్న ఇంగ్లండ్ అందుకు అన్ని మార్గాలను అన్వేషిస్తోంది. ఈ క్రమంలోనే ఈసీబీ మేనేజింగ్ డైరెక్టర్ రాబ్ కీ మాట్లాడుతూ.. మాజీ కెప్టెన్ బెన్ స్టోక్స్(దీవఅ శ్‌శీవం) యూటర్న్ తీసుకొనే అవకాశాలు లేకపోలేదని చెప్పాడు. వచ్చే ఏడాది యాషెస్ సిరీస్‌లో లక్ష్యంగా స్క్వాడ్ కూర్పుపై దృష్టి సారించింది ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు. కొత్త కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ నేతృత్వంలో నిలకడగా విజయాలు సాధించానలనుకుంటున్న ఇంగ్లండ్.. మాజీ కెప్టెన్ బెన్ స్టోక్స్ యూటర్న్ తీసుకున్నా అందుకు సరే అనేలా ఉంది. ఇంతకు ఈ విషయాన్ని జట్టు మేనేజింగ్ డైరెక్టర్ రాబిన్ కీ స్వయంగా వెల్లడించాడు. అంతకుముందు ఆస్ట్రేలియా కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ మాట్లాడుతూ.. 'స్టోక్స్ మరొక యాషెస్ ఆడాలనితాను కోరుంటున్నాన'ని అన్నాడు. మెక్‌డొనాల్డ్ కామెంట్స్‌పై స్పందించిన రాబి.. 'మామూలుగా అయితే వీడ్కోలు అనంతరం స్టోక్స్ కామెంటరీ బాక్స్‌లో ఉండాలి. కానీ, ఆసీస్ కోచ్ కోరుకున్నట్టు అతడు తన నిర్ణయాన్ని మార్చుకుంటే జట్టులోకి తీసుకుంటాం. స్టోక్స్‌తో ఏదైనా సాధ్యమే. అతడు గనుక యూటర్న్ తీసుకుంటే అది చాలా గొప్ప విషయం. అయితే.. అతడు తన ఆలోచనను మార్చుకోకపోవచ్చు. అందులో నాకు ఆశ్చర్యమేమీ లేదు. కానీ, ఏదైనా జరిగే అవకాశముంది' అని పేర్కొన్నాడు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య వచ్చే ఏడాది జూన్ 18 నుంచి ఐదు టెస్టుల యాషెస్ సిరీస్ జరుగనుంది.

## చీఫ్ సెలెక్టర్ రేసులో అశ్విన్.. వరల్డ్‌కప్ ముందే బాధ్యతలు చేపట్టేనా..!

వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ కంటే ముందు చీఫ్ సెలెక్టర్‌గా సేవలందిస్తున్న అజిత్ అగార్కర్(ూఝఱ్ఞ ూస్ఖుతీఓఖుతీ) పదవీకాలం ముగియనుంది. సెప్టెంబర్‌తో అగార్కర్ కాలపరిమితి పూర్తి కానున్నందున తదుపరి ప్రధాన సెలెక్టర్ ఎవరు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అశావహులు చాలామందే ఉన్నప్పటికీ మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ (ౡఖుఙఱష్ఖుఅస్ఖుఅ ూంష్ట్రషఱఅ) రేసులో అందరికంటే ముందున్నాడనే కథనాలు వస్తున్నాయి. బీసీసీఐ కూడా అగార్కర్ స్థానంలో మాజీ ఆఫ్ స్పిన్నరైన యశ్‌కు బాధ్యతలు అప్పగించనుందనే వార్తలు నెట్టింట వైరలవుతున్నాయి. చీవషం సీనియర్లను పక్కన పెట్టేసి.. కుర్రాళ్లకు పెద్దపీట వేయడంతో పాటు స్క్వాడ్ ఎంపిక కూడా అస్సలు బాగుండడం లేదనే ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్. ఇటీవల ఐర్లాండ్, ఇంగ్లండ్ గడ్డపై టీ20 సిరీస్ ఓటమితో హెడ్‌కోచ్ గౌతం గంభీర్, ప్రధాన సెలెక్టర్ అగార్కర్ పనితీరపై విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో, పదవీకాలం ముగింపు దశలో ఉన్న గవార్కర్‌ను పొడిగిస్తారా? లేదా? అనేదానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఇదిలా ఉండగా.. అప్పుడే అగార్కర్ వారసుడు ఎవరు? అనే చర్చ మొదలైంది.



## రష్మికకు గాయాలు

ప్రముఖ నటి రష్మిక మందన్న గాయపడ్డారు. 'మైసా' సినిమా పాట చిత్రీకరణలో భాగంగా డ్యాన్స్ రిహార్సల్స్ చేస్తుండగా ఒక్కసారిగా జారిపడటంతో ఈ ఘటన చోటుచేసుకున్నది. హుటాహుటిన ఆమెను సమీపంలోని హాస్పిటల్‌కి తరలించారు. వైద్యపరీక్షల అనంతరం రష్మిక తుంటి భాగంలోని కణజాలానికి బలమైన గాయమైనట్టు వైద్యులు గుర్తించారు. రష్మికకు తగిలిన ఈ గాయం విషయంలో వైద్యులు సైతం ఆశ్చర్యపోయారు. తీవ్రమైన శారీరక శిక్షణ పొందే క్రీడాకారుల్లో మాత్రమే ఈ తరహా గాయాలు కనిపిస్తాయని వారు వెల్లడించారు. ఆరు వారాలు ఆమెకు విశ్రాంతి అవసరమని సూచించారు. అనుకోని ఈ ప్రమాదం కారణంగా రష్మిక ప్రస్తుతం నటిస్తున్న చిత్రాలకు సంబంధించిన షెడ్యూల్స్‌లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. ఆమెకు చెందిన సన్నివేశాలు, పాటలు, ఫైట్స్ ఉన్న షెడ్యూల్స్‌ని తాత్కాలికంగా మేకర్స్ వాయిదా వేశారు. కొన్ని రోజుల క్రితం కాకినాడ పోర్ట్‌లో అగ్ర నటుడు బాలకృష్ణ గాయపడ్డ విషయం తెలిసిందే. 'డ్రాగన్' షూటింగ్‌లో ఎన్టీఆర్ కూడా గాయాలపాలయ్యారు. 'పెద్ది' షూటింగ్ సమయంలో ఏర్పడ్డ గాయానికి కోయంబత్తూరు వెళ్లి రామ్‌చరణ్ సర్జరీ చేయించుకున్నారు. ఈ వరుస ఘటనల నేపథ్యంలో ఇప్పుడు రష్మిక కూడా గాయపడటంతో ఆందోళన వ్యక్తమవుతున్నది.

## హిట్లు కొట్టినా పట్టించుకోవడం లేదే..! అవకాశాల కోసం ఎదురుచూస్తున్న కేథరిన్ థ్రెసా

మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ అయింది అందాల ముద్దుగుమ్మ కేథరిన్ థ్రెసా. హీరోయిన్ గా కెరీర్ మొదలు పెట్టి తొలి సినిమాతోనే మంచి హిట్ అందుకుంది. ఆ తర్వాత వరుసగా సినిమాలు చేసి మెప్పించింది ఈ అమ్మడు.. పూరీజగనాద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇద్దరమ్మాయిలతో అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. ఈ సినిమాలో అల్లు అర్జున్ సరసన నటించి ఆకట్టుకుంది. తొలి సినిమాలో గ్లామరస్ గా కనిపించి మెప్పించింది కేథరిన్ థ్రెసా. సినిమా డిజాస్టర్ అయినా ఈ ముద్దుగుమ్మ గ్లామర్ కు మంచి మార్కులు పడ్డాయి.. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి మెప్పించింది. కానీ సాలిడ్ సక్సెస్ మాత్రం అందుకోలేకపోయింది ఈ చిన్నది. స్టార్ హీరోల సినిమాల్లో నటించిన హిట్స్ పడలేదు. అదే క్రమంలో ఆచితూచి సినిమాలు ఎంచుకుంటూ వచ్చింది. మెయిన్ హీరోయిన్ గానే కాదు సెకండ్ హీరోయిన్ గానూ సినిమాలు చేసింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సరైనోడు సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ సినిమాలో సెకండ్ హీరోయిన్ గా నటించింది. అలాగే రానా నేనే రాజు నేనే మంత్రి సినిమాలోనూ సెకండ్ హీరోయిన్ గా కీలక పాత్రలో మెరిసింది. ఇక కళ్యాణ్ రామ్ నటించిన బింబిసార సినిమాతో భారీ హిట్ ఖాతాలో వేసుకుంది. ఈ సినిమాలో కూడా ఇద్దరు హీరోయిన్స్ నటించారు. ఇలా చాలా వరకు సెకండ్ హీరోయిన్ గానే మెప్పించింది కేథరిన్ థ్రెసా. వీటితోపాటే .. చిరంజీవి రవితేజ నటించిన వాల్తేరు వీరయ్య సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. ఈ సినిమాలో రవితేజ సరసన నటించింది. ఈ సినిమాలన్నీ మంచి విజయాలను అందుకున్నాయి. మెయిన్ హీరోయిన్ గానే కాదు, సెకండ్ హీరోయిన్ గానూ నటించి ఆకట్టుకుంది ఈ అందాల భామ.





## మిస్టికల్ థ్రిల్లర్ కాళాంకి భైరవుడు

గ్రామీణ నేపథ్యంలో రూపొందిస్తున్న మిస్టికల్ థ్రిల్లర్ 'కాళాంకి భైరవుడు'. హరిహరన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కె.ఎన్.రావు, డా॥ రాచమల్ల శ్రీనివాస రావు తెరకెక్కిస్తున్నారు. రాజశేఖర్ వర్మ, రితికాచక్రవర్తి, పూజ కిరణ్, భవ్యశ్రీ కీలక పాత్రధారులు. ఇటీవలే విజయవాడలో ఈ సినిమాలోని 'ఏంటో ఎమో' అనే మెలోడీ గీతాన్ని ఆవిష్కరించారు. బ్లాక్‌మేజిక్ కాన్సెప్ట్‌తో ఈ సినిమాను తీశామని, అనుక్షణం సస్పెన్స్ ప్రధానంగా అనూహ్య మలుపులతో ఆకట్టుకుంటుందని దర్శకుడు తెలిపారు. ప్రేక్షకులకు సరికొత్త థియేట్రికల్ అనుభూతినిచ్చే చిత్రమిదని నిర్మాత పేర్కొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020